# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

ఆదివారం

28.12.2025


## బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28 న రాజన్న సిరిసిల్లా జిల్లా నూతన సర్పంచులకు ఘన సన్మానం

**- కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం - పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్లా జిల్లాలో నూతనంగా ఎన్నికైన గౌరవ బీసీ సర్పంచులకు ఈ నెల 28 న ఉదయం బీసీ సాధికారిత సంఘం వేములవాడ కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని,ఇట్టి సన్మాన కార్యక్రమానికి రాజన్న సిరిసిల్లా జిల్లాలోని గౌరవ బీసీ సర్పంచులు హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు, పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరారు బీసీల ఐక్యత కొరకు,బీసీల్లో మరింత రాజకీయ చైతన్యం కొరకు,బీసీల సమస్యల పరిష్కారం కొరకు,బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకొనుట కొరకు,బీసీల ఆత్మీయ సన్మాన సమావేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని,ఇట్టి కార్యక్రమానికి బీసీ సాధికారిత సంఘం నేతలు,సభ్యులు,వివిధ బీసీ కులాల జిల్లా నేతలు,మండల నేతలు,గ్రామ నేతలు హాజరై సర్పంచుల సన్మాన కార్యక్రమం విజయవంతం చేయగలరని కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు బీసీ నేతలను కోరారు.



## జిల్లా విద్యాధికారిచే ఇంగ్లీష్ టీచర్ కర పుస్తకం ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా విద్యాధికారి రాజు ఆంగ్ల ఉపాధ్యాయుల కొరకు %జుూూ% (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) వారి ఆధ్వర్యంలో తయారుచేయబడిన పదవ తరగతి ఆంగ్ల పుస్తక కరదీపికను (హ్యాండ్ బుక్) శనివారం ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రాజు మాట్లాడుతూ ఈ ఉపాధ్యాయ కరపుస్తకం ఆంగ్ల భాష ఉపాధ్యాయులకు చాలా ఉపయోగకరంగా ఉందని, విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించడానికి, ఆత్మవిశ్వాసం పెంపొందిచందానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్టా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, డీఎస్ఓ సిద్దరామారెడ్డి, డీసీఈబీ సెక్రటరీ నీలం లింగం, ఎల్టా కోశాధికారి విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రక్తదానంలో డాక్టర్ బాలు సేవలు అభినందనీయం

**- వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను హనుమకొండ లో నిర్వహించిన కార్యక్రమంలో వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం, సమన్వయకర్త నారాయణ లు సన్మానించడం జరిగింది. వ్యక్తిగతంగా 78 సార్లు రక్తదానం చేయడమే కాకుండా, 18 సంవత్సరాల నుండి అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం, రక్తదాన శిబిరాల నిర్వహణ, యువతకు రక్తదానం పై అవగాహన సదస్సులు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించిన మొదటి వ్యక్తిగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్,ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం అభినందనీయమని అన్నారు. సేవలకు గుర్తింపును ఇచ్చినందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శకావత్,అశోక్, సంతోష్ మరియు అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.



### వరంగల్‌లో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరం









**- 150 మందికి పైగా దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు, వీల్ చైర్లు, ట్రై సైకిళ్ల పంపిణీ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని ఎంవీ కాలనీ, కొత్తవాడలో ఉన్న పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ప్రాంగణంలో, పరికిపండ్ల నరహరి స్థాపించిన ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, భగవాన్ మహావీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ సేవా కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు అందించడం కేవలం ఒక సహాయం కాదు, వారి జీవితాల్లో తిరిగి నడిచే ధైర్యాన్ని, స్వావలంబనను నింపడమే" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి , జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ పాల్గొని శిబిరాన్ని సందర్శించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, కొలతల ప్రక్రియను, కృత్రిమ కాళ్ల అమరికను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆలయ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ శిబిరానికి ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో దివ్యాంగులు హాజరయ్యారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సక్రమమైన నిర్వహణతో రిసీవ్ చేసి, నిపుణులచే శరీర కొలతలు తీసుకుని అదే రోజున కృత్రిమ కాళ్లు అమర్చడం ఈ శిబిరంలోని ప్రత్యేకతగా నిలిచింది. డిసెంబర్ 27వ తేదీన మాత్రమే సుమారు 150 మందికి పైగా దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ కాళ్లు అందజేయగా, అవసరాన్ని బట్టి వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి, మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు దయపై ఆధారపడే వ్యక్తులు కారు. సరైన సహాయం, అవకాశాలు అందితే వారు కూడా గౌరవంగా, స్వావలంబనతో జీవించగలరు. ఈ శిబిరం ద్వారా మేము వారికి ఒక పరికరం మాత్రమే ఇవ్వడం కాదు, వారి జీవితాల్లో తిరిగి నిలబడే నమ్మకాన్ని ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. ఆలయ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో సేవలు అందిస్తూ, సమాజంలో చివరి వరుసలో ఉన్న వ్యక్తి వరకు సహాయం చేరాలనే సంకల్పంతో పనిచేస్తున్నాం" అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు ఆయన వెల్లడించారు. శిబిరంలో మహావీర్ ట్రస్ట్ బాధ్యులు ఇంద్రజన్, ఆలయ ఫౌండేషన్ సీఈవో రమేష్ బాబు, అడిషనల్ సీఈఓ రాజేంద్రకుమార్, కీర్తి నాగార్జున, వరంగల్ ఇంచార్జి పరికిపండ్ల వేణు, కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, చిప్ప వెంకటేశ్వర్లు నేత, గాజుల సంపత్, బొజ్జపల్లి సుభాష్, మంత్రి లింగమూర్తి ఎలగం చిన్న కొమురయ్య, బేతి అశోక్, దామెర రాజ్ కమల్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ లు ఆడెపు స్వప్న, బసవరాజ్ కుమారస్వామి, గుండేటి నరేంద్ర కుమార్, జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ , కొమిరిశెట్టిఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త.**

మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శనివారం ఎం ఐ జి కాలనీలో గల ఇందిరా మహిళా భవనం నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ లు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో శ్రీమతి విజయలక్ష్మి , రమ్య లు విజేతలనుగా ఎంపిక చేశారు. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు జ్యోతి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, మహిళా మండలి సభ్యులు బి. లక్ష్మి, కళావతి తదితరులు పాల్గొన్నారు.



## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**- అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసిన ఎంపీడీవో పాలకొండ మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులు**

**నీలగిరి వార్త (షాద్ నగర్)**

షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అచ్చంపేట ఎంపీడీవో పాలకొండ మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారిని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నాడ ప్రకాష్ గౌడ్, మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, గూనెల్లి రమేషప్ప, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, జనార్ధన్ గౌడ్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్, శంకర్ గౌడ్, యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త లేబర్ కోడ్స్ తో గ్రామీణ కార్మికులకు ఉపాధి కోల్పోయే పరిస్థితి

**- కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతు, వ్యవసాయకార్మిక పాలసీలకు వ్యతిరేకం గా సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక మరియు ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.. నిజాంపేట్ భవన నిర్మాణ కార్మికుల అడ్డ దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడ జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలు ఎంజీఎన్ ఆర్ఈజీఏ,నూతన విద్యుత్ చట్టం, నాలుగు లేబర్ కోడ్స్, శాంతి ఒప్పందం వంటి ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ పూర్తిగా కార్మిక వ్యతిరేకమని, వీటి వల్ల ఉపాధి అవకాశాలు తగ్గి 12 గంటల పనిగంటలు విధించే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఎంజీఎన్ఆర్ఈజీఏ నూతన విధానం వల్ల గ్రామీణ కార్మికులకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. నూతన విద్యుత్ చట్టం ద్వారా ఉచిత విద్యుత్తును రద్దు చేసి విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. శాంతి ఒప్పందం




వల్ల అణు విద్యుత్తు రంగంలో ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కికి తీసుకోవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో సిఐటియు బాచుపల్లి మండల కమిటీ సభ్యుడు పి.స్వామి, సిఐటియు నాయకులుఎం నరసింహ, రాములు, ధనరాజు, దాస్, శ్రీనివాస్, నరేష్, కిషోర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 525 ను వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల ధర్నా







**- టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందజేత..**

**- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త :

తెలంగాణ ప్రభుత్వం సమాచార శాఖ ఇటీవల విడుదల చేసిన జీవో 525 ద్వారా వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డు అయిన అక్రిడిటేషన్ కార్డ్ లు భారీ సంఖ్యలు తగ్గే ప్రమాదం ఉందని, వెంటనే జీవో 252 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై జీవో 252 కు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టను నినాదాలు చేశారు. ధర్నా అనంతరం మీడియాతో టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 23 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయగా ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ కార్డులు జారీ చేయకపోగా ఉన్న కార్డులను కోత విధించే విధంగా జీవో 252 విడుదల చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రత్యక్ష ఉద్యమంలో భాగస్వాములైన జర్నలిస్టులకు నేడు అవమానం ఎదురవడం దురదృష్టకరమని అన్నారు. లక్ష జనాభా కు ఒక కార్డు చొప్పున హైదరాబాద్ అర్బన్ ఏరియాలో ఉన్న అతిపెద్ద నియోజకవర్గాలలో కేవలం ఒకే కార్డుతో జర్నలిస్టులు ఏ విధంగా న్యాయం పొందుతారో మీడియా అకాడమీ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మీడియా అకాడమీ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించిన అల్లం నారాయణ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విధివిధానాలను రూపొందించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా 23 వేల అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయించారని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం 100 కోట్ల బడ్జెట్ ను అసెంబ్లీ లో ప్రకటింప చేసి 42 కోట్ల రూపాయల నిధులను మీడియా అకాడమీ అకౌంట్లో జమ చేసిన చరిత్ర అల్లం నారాయణ గారిదని అన్నారు. హెల్త్ కార్డులు ఇండ్ల స్థలాలు సాధించిన చరిత్ర అల్లం నారాయణ గారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న టి యు డబ్ల్యూ జే నాయకత్వాన్నిదని స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఎలాంటి సంక్షేమ పథకాలు తీసుకు రాకపోగా ఉన్న అక్రిడేషన్ లను కూడా కోత పెట్టి విధంగా జీవో తీసుకు రావడానికి గల కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు యూనియన్ నాయకులమని చెప్పుకొని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి తన పదవికి రాజీనామా చేసి జర్నలిస్టుల పక్షాన పోరాటానికి కలిసి రావాలని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల హక్కులను కాలరాయాలని చూస్తే ఏ ప్రభుత్వానికైనా వ్యతిరేకంగా పోరాటం చేయడానికి టీయూడబ్ల్యూజే సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యదర్శి పైల్ల విట్టల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియర్ జర్నలిస్టులు అవమానానికి లోను కావలసిన దుస్థితి నేడు దాపురించిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పోరాటం చేసిన తమలాంటి జర్నలిస్టులు కూడా ఈరోజు అక్కుల సాధన కోసం అని రోడ్లపై బైఠాయించి పరిస్థితి రావడం దానికి ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతటి ఉద్యమాలకైనా వెనుకాడేది లేదని విటల్ రెడ్డి తేల్చి చెప్పారు. ధర్నా అనంతరం కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా జిల్లా అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్రీనివాస్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి గాదం రమేష్, కోశాధికారి వెంకటేష్, రాష్ట్ర నాయకులు చందర్, జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, యూనియన్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ, శేర్లింగంపల్లి నియోజక వర్గం అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు కృష్ణ, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు సైదులు, షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జోనల్ కమిషనర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన. బి ఆర్ ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా కొత్తగా డివిజన్లను పెంచుతూ నూతన జోనల్ కమిషనర్లను నియమించిన సందర్భంగా, కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో నూతన జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ ఝా ని సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, కుత్బుల్లాపూర్ జోన్ అభివృద్ధి దిశగా సమర్థవంతమైన పరిపాలన అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎస్ఆర్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి, ప్రభాకర్ , కిషోర్ కుమార్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సూరారం డివిజన్లో సందల్ గర్వీ కార్యక్రమంలో - పాల్గొన్న పుప్పాల భాస్కర్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ పరిధిలోని సోనియా గాంధీ నగర్లో ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సందల్ గర్వీ కార్యక్రమానికి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, భారతదేశం సర్వమత సమ్మేళన దేశమని, హిందూ%-%ముస్లింలు గంగా%-%జమునా తహజీబ్ను ప్రతిబింబిస్తూ అన్నదమ్ముల వలె ఐక్యతతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. మతాల మధ్య సౌహార్దం, పరస్పర గౌరవం కొనసాగినప్పుడే సమాజంలో శాంతి, అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని, ప్రజలంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసిఫ్ గారు, అస్రా గారు, రాణి గారు, నాగేష్ గారు, జన్దిన్ గారు, రవికుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ గాంధీల మాటలు ఎవరూ నమ్మరు

**గాంధీల పేరుతో ఎన్ని పథకాలు ఉన్నాయో చెప్పాలి**

**బంగ్లా హిందువుల ఊచకోతపై కాంగ్రెస్ ఎందుకు మాట్లాడదు**

**మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు విమర్శలు**

హైదరాబాద్,డిసెంబరు27 నీలగిరి వార్త ప్రతినిధి

దేశంలో నకిలీ గాంధీల మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ పేరు లేకుంటే నకిలీ గాంధీలకు మనుగడ ఉండదని భయపడుతున్నారని విమర్శించారు. మహాత్మాగాంధీపై సోనియాగాంధీ కుటుంబానికి చిత్తశుద్ధి ఉంటే వారి హయంలో గాంధీ పేరుతో ప్రవేశ పెట్టిన పథకాల శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 150 పథకాల్లో రెండు, మూడు పథకాలు మాత్రమే కాంగ్రెస్ గాంధీ పేరు పెట్టిందని ఆరోపించారు. బంగ్లాదేశ్లో హిందువులపై జరిగే హింసపై కాంగ్రెస్ కనీసం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు రఘునందన్ రావు. ’తండ్రి ఈవీఎంలు ప్రవేశపెడితే కొడుకు దాన్ని వ్యతిరేకిస్తాడు. మీరు గెలిస్తే ఈవీఎంలు పని చేస్తున్నట్లా.. మేము గెలిస్తే పని చేయనట్లా?. ఇదెక్కడి సంస్కృతి ? రాహుల్ గాంధీకి తండ్రి అంటే గౌరవం, విశ్వాసం లేదు. ముక్కలైన కాంగ్రెస్.. దేశాన్ని ముక్కలుగా చేయాలని చూస్తోంది. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు , కంప్యూటర్ ఆపరేటర్లకు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఇంకెవరికి పైసలు ఇవ్వదు. రేవంత్రెడ్డి ప్రభుత్వం నుంచి పంచాయతీలకు రూపాయి అందడం లేదు. లోకల్ అడ్మినిస్ట్రేషన్ అనే పదానికి అర్థం లేకుండా కాంగ్రెస్ చేసింది. గతంలో కాంగ్రెస్ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చింది. మల్లికార్జున ఖర్గే ముందు.. మీ సొంత రాష్ట్రంలో పంచాయతీ చూసుకోండి. అక్కడ రేపు ఎన్నికలు వస్తే ఏమవుతుందో అది చూసుకోండి’ అని రఘునందన్ రావు విమర్శించారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి లక్ష్మీ దేవస్థానం 29వ వార్షికోత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజవర్గంలోని గాజులరామారం డివిజన్ వెంకటాద్రి హిల్స్ (హెచ్ ఏ ఎల్ కాలనీ) లోని శ్రీ సత్యనారాయణ స్వామి లక్ష్మీ దేవస్థానం 29వ వార్షికోత్సవంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ దేవాలయం చాలా ప్రసిద్ధి చెందినదని, సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సత్యనారాయణ స్వామి దయ వల్ల సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, మరియు ఆలయ ధర్మకర్త గణేష్ సింగ్, సురేందర్ సింగ్, రాం నారాయణ, సుబ్బారాయుడు, వెంకట సుబ్బయ్య, యాదగిరి, రాజు పంతులు మరియు ఆలయ కమిటీ వారు భక్తులు పాల్గొన్నారు.



## చేవెళ్ళ నియోజక వర్గం లోని కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం

**- చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి





ఆది వారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు శంషాబాద్ లోని కె ఎల్ సి సి ఫంక్షన్ హాల్ లో రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది ..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు మరియు రంగా రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేవెళ్ళ మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి , కాంటెస్టడ్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ గౌడ్ , కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి , నరేందర్ , ఇంచార్జి లు , సహా జిల్లా నాయకులు అందరూ పాల్గొంటున్నారు...కావున మన నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాల లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ లు అందరూ పాల్గొనాలని కోరుతున్నాను.పామేన భీమ్ భరత్లి చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

# అయ్యప్ప స్వామి మండలం పూజ లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోనిరావినారాయణరెడ్డి నగర్ లో శ్రీరామ భక్తాంజనేయ స్వామి దేవాలయము నందు గోపి గురుస్వామి గారి ఆధ్వర్యంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మండలం పూజ 13 వ సంవత్సరము మహా ఉత్సవము, బస్తీ స్వాములు, బస్తీ పెద్దలు, ఆధ్యారంలో జరిగాయి. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు కార్పొరేటర్ గాజులరామారం రావుల శేషగిరి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జేఏసీ ప్రెసిడెంట్ పీటల మల్లేష్, సాతాల గోపాల్, మురలీకృష్ణ, భాస్కర్, హనుమంతు నాయక్, ప్రసాద్ రెడ్డి, సోమేశ్ గురుస్వామి, మన్మధ గురుస్వామి, నగేష్ గురుస్వామి, జగదీష్ గురుస్వామి, శ్రీనివాస్ గురు స్వామి, వెంకటేష్ గురు స్వామి, వైకుంఠ గురుస్వామి, పాల్గొన్న గురుస్వామి, శ్రావణ్ గురు స్వామి, గోవింద్ గురు స్వామి, తిరుపతి గురు స్వామి, మల్లేష్ గురు స్వామి,ఎం శ్రీనివాస్ గురు స్వామి, మహేష్ స్వామి, మణికంఠ స్వాములు, భజన బృందం రాజు, చక్రి, మల్లేష్, ఆంజనేయులు, జహంగీర్,ఈశ్వర్, రాజు, నాగరాజు, ప్రసాద్, తదితర స్వాములు పెద్దలు మహిళలు బస్తి వాసు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యంలో పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ డివిజన్ ప్రగతి ఎంక్లేవ్ నివాసితులు సాయి బాలాజీ ఇన్ఫ్రా సంస్థ అధినేతలు, అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యంలో పారిశుధ్య కార్మికులకు శనివారం రోజు అట్టేపల్లి పురుషోత్తం శోభారాణి, రామప్రభు స్వప్న దంపతులు పారిశుధ్య కార్మికులకి చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి బ్రదర్స్ పురుషోత్తం, రామప్రభు లు మాట్లాడుతూ.. స్వచ్ఛ హైద్రాబాద్ కోసం పారిశుధ్య కార్మికులు తెల్ల వారు జామున పరిశుభ్రత కోసం వీధులు ఊడ్చి అంకిత భావంతో పని చేస్తూ వృత్తిలో నిమగ్నమైన వారి విశిష్టమైన సేవలను గుర్తించి వారికి మా తండ్రి స్వర్గీయ అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ పేరు మీద వారికి నాణ్యమైన చీరలను అందించడం మాకు ఎంతో సంతోషకరమైన విషయం అని, సమాజానికి మా వంతుగా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం సామాజిక బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతాం అని ఈ సందర్భంగా అట్టేపల్లి బ్రదర్స్ తెలిపారు.



# ఘనంగా మైసమ్మ, ఈదమ్మా ఆలయాల వార్షికోత్సవం

- బోనాల ఊరేగింపు. పోతురాజుల విన్యాసాలు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట. మండల పరిధిలో నీ నారెగూడ గ్రామం లో శనివారం గ్రామంలోని మైసమ్మ, ఈదమ్మ దేవాలయాల ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం మైసమ్మ, ఈదమ్మ, ఊరడమ్మ లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ముందుగా మైసమ్మ కు బోనాల ఊరేగింపు తో గ్రామం పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం ఈదమ్మకుబోనాల తో నైవేద్యాలు చెల్లించి గ్రామస్తులు మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపు ముందు పోతురాజుల విన్యాసాలు, శివసత్తులు, యువకుల ఆటలతో గ్రామం మారుమోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీపిక, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నారెగూడలో బోనాల ఊరేగింపు దృశ్యం.

బోనాల ఊరేగింపు దృశ్యం



## కోట్ పల్లి ఆయకట్టు రైతులకు ప్రభుత్వం పంట సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



1967లో స్థాపించబడిన కోట్ పల్లి ప్రాజెక్టు సంవత్సరాలుగా చిన్న చిన్న మరమ్మత్తులు, నిర్మాణ పనులు గురైంది కానీ అప్పటినుండి ఆధునికరించబడలేదన్నారు. ఆధునీకరణ పనులకు కాంక్రీట్ సిమెంట్ లైనింగ్, గైడ్ వాల్స్ నిర్మాణం, నిర్మాణాల బలోపేతం అవసరం ఉందని ఆయన తెలిపారు. 2025-26 రబీ సీజన్ లో కుడి కాలువతో ప్రారంభించి, ప్రాజెక్టుకు ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. కుడి కాలువలో 24 కిలో మీటర్ల పొడుగు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఆధునీకరణ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసి కాలువ యొక్క నీటిపారుదల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి అదేవిధంగా రైతు సమాజానికి దీర్ఘకాల ప్రయోజనం చేకూర్చేందుకు పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. పనులు సులభతరంగా చేయడానికి కాలువలోకి నీటిని విడుదల చేయడం నిలిపివేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరి సాగు కోసం ప్రధానంగా కాలువ నీటిపై ఆధారపడిన కుడి కాల్వ కింద ఉన్న ఆయకట్టు రైతులకు ప్రభుత్వం పంట సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, 2025-26 యాసంగి సీజన్ కోసం వరి పంట సాగును నిలిపివేలని రైతులను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభ్యర్థించారు.

# సహకార సంఘాలను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో సర్కార్

- నామినేట్ చేసే అధికారం ప్రభుత్వానికి లేదు
- ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో దురాలోచన
- ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాజీ జెడ్పిటీసి ప్రధమ సింగిల్ విండో చైర్మన్ ఆరోపణ

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



సహకార సంఘ ఎన్నికల్లో గెలిచే సత్తా లేక పరోక్షంగా అధికారం రావాలని ప్రయత్నిస్తున్న అధికారపక్షం ఈ రెండు సంవత్సరాల పాలలో రైతులకు రైతుబంధు పూర్తిగా వేయలేదు వ్యవసాయ రుణాల మాఫీ పూర్తిగా రాలేదు యూరియా కొరత తీవ్రంగా ఉంది అందు వల్ల రైతులు ఓటు వేయరని ఆలోచించి నామినేట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు చట్ట పరిధిలో ఇటువంటి చర్యలు చేపట్టలేరు ఎట్టి పరిస్థితుల్లో ఓటు ద్వారానే పాలకవర్గాలను ఎన్నుకోవలసిన అవసరం ఉంది కాబట్టి వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఓటింగ్ ద్వారానే సహకార సంఘాలకు ఎన్నికలు జరపాల్సిందిగా ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాజీ జెడ్పిటిసి ప్రధమ సింగిల్ విండో చైర్మన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంజాల కృష్ణమూర్తి అజీమ్ రాచమల్ల దుర్గయ్య మహమ్మద్ అక్బర్ పాల్గొన్నారు.

## హైద్రాబాద్ మొత్తం లో ఒక్క చందానగర్ సర్కిల్ పేరు ను ఎవరి కోసం మార్చారు

- సర్కిల్ కార్యాలయాలన్నీ చందానగర్ లో పేరు మాత్రం మియపూర్..
- చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ధ్వజం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



కొత్త సర్కిల్ గా మియపూర్ పేరు పెట్టడం ఎవరికి అభ్యతరం కాదు కానీ చందానగర్ సర్కిల్ పేరును తీసివేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చందా నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ధ్వజ మెత్తగా రాజకీయాలకు అతీతంగా ఈ విషయం పై నాయకులు స్పందిస్తారా? లేరా? అని ఆమె ప్రశ్నించారు. ప్రజాప్రతినిధుల అండతో పేరు మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు చందా నగర్ సర్కిల్ పేరు తెసివేయటానికి బాధ్యత వహిస్తారా లేదా? కొంత మంది ప్రజాప్రతినిధుల(బినామిల)కోసమే పేరు మార్పుదశాబ్దాకాలంగా ఉన్న చందానగర్ పేరు ని తీసివేయటం ఎవరి ప్రోద్బలం తో జరిగిందో తెలపాలి ప్రజాప్రతినిధుల స్వలాభం కోసం అధికారులు పని చేయడం దారుణం అని పార్టీలకు అతీతంగా నాయకులు అందరం స్పందించాలి. చందానగర్ డివిజన్ మాజీ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపి పనిచేయడం వల్ల ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రాష్ట్ర ఎన్నికల కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా రెవెన్యూ, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ఉద్యోగ బాధ్యతలలో భాగంగా ప్రజలకు అంకితభావంతో సేవలందించాలన్నారు. బదిలీపై వెళ్తున్న లింగ్యా నాయక్ రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపారని కలెక్టర్ తెలిపారు. అధికారుల దృష్టిలో మానవత్వం ఉన్న వ్యక్తిగా, మృదు స్వభావిగా, సౌమ్యులుగా గుర్తింపు తెచ్చుకోవడం అంటే లింగ్యా నాయక్ కలుపుగోరు తనానికి నిదర్శనమని కలెక్టర్ కొనియాడారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా అధ్యాయనం చేసి పరిష్కరించడంలో తన కృషి ఎంత ఉందని కలెక్టర్ అన్నారు. బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలో పని చేయడం వల్ల మంచి అనుభూతిని పొందానన్నారు. ఈ ప్రాంత వాతావరణం అనారోగ్యానికి గురికాకుండా సహకరిస్తు ందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని నాయకులు, ప్రజలు తమ సహాయ సహకారాలు అందించడం వల్ల ఉద్యోగ ధర్మాన్ని కూడా



ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించగలిగానని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా అందరిని భాగస్వాములు చేస్తూ ముందుకు వెళితే సమస్యల పరిష్కారం సులువుగా అవుతుందని ఆయన అన్నారు. వీడ్కోలు సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, డిఆర్ఓ మంగీలాల్, జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్, డిబిసిడిఓ కమలాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న జీవో 252 ను సవరించాలి

## - జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్

-ఎహక్కుల సాధన కోసం కదం తొక్కిన మేడ్చల్ జర్నలిస్టులు..!
- జీవో 252 ను వ్యతిరేకిస్తూ మేడ్చల్ కలెక్టరేట్ ముందు
- టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ధర్నా..!
- సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం..!
- రెండు కార్డుల విధానాన్ని స్వస్తి పలకాలి.. బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్ లి కోల వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే జీఓ నెం.252ను తక్షణమే సవరించాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ బృందం బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం, టీయూడబ్ల్యూజే ( టి యు డబ్ల్యూ జె - హెచ్ -143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మేడ్చల్ జిల్లా జర్నలిస్టులతో కలిసి ఆందోళన ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని, కుత్బుల్లాపూర్ కూకట్పల్లి,మల్కాజ్గిరి మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అక్రిడేషన్ కార్డులకోత విధించే జీవోలను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తూ 252 జీవో తీసుకురావడం శోచనీయమన్నారు. లోప భూయిష్టమైన ఈ జీవో వల్ల మేడ్చల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాల్లో, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అక్రిడేషన్ కార్డులకు కోత పడుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటికీ సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదన్నారు. కొత్త జీవో వల్ల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని, జీవో 252 జర్నలిస్టుల జీవితాలకు గొడ్డలి పెట్టులాంటిదనీ , దీని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.పాత జీవో 239 యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్ కు సంబంధించిన స్పష్టమైన గైడ్ లైన్స్ ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా బొమ్మ అమరేందర్, ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు కోరారు.ధర్నా అనంతరం జర్నలిస్టు సమస్యలపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు అక్రిడేషన్ కార్డులతో పాటు జర్నలిస్టుల సమస్యలపై, రాష్ట్ర ప్రభుత్వానికి, మా సమస్యలను పరిష్కరించమని, మీ ద్వారా ప్రభుత్వానికి తెలుపవలసిందిగా వారు కోరారు. మేడ్చల్ జిల్లా జర్నలిస్టులను దృష్టిలో పెట్టుకుని అక్రిడేషన్ల కార్డులను కోత విధించవద్దని కోరగా అదన కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.




జర్నలిస్టుల నివాస స్థలాల విషయంలోనూ సాధ్యాసాధ్యాలను కలెక్టర్ కలెక్టర్ తో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని అదనపు కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శివాజీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు, మేడ్చల్ జిల్లా స్టాపర్స్, మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, రవిచంద్ర (దిశ,) , రామారావు (నమస్తే తెలంగాణ) , హనుమంత రెడ్డి (విజయ క్రాంతి), రచ్చ శ్రీనివాస్ (ఆంధ్రప్రభ),, భరత్ కళ్యాణ్ (జనం సాక్షి), కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శులు సుధీర్ మంకాల, కృష్ణారెడ్డి, కూకట్పల్లి అధ్యక్ష కార్యదర్శులు యాకయ్య నాగరాజు మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు , బండారి జార్జ్ విల్సన్, గిరి గౌడ్ కాప్రా ప్రెస్ క్లబ్ కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి,కిరణ్ కుమార్, జవహర్ నగర్ ప్రెస్ క్లబ్ జవహర్ నగర్ ప్రెస్ క్లబ్, జవహర్ నగర్ ప్రెస్ క్లబ్ కీసర ప్రెస్ క్లబ్ కీసర ప్రెస్ క్లబ్ మేడ్చల్ ప్రెస్ క్లబ్ షామీర్పేట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ నేత, అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుక్క రవి అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుక్క రవి, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, సోమయ్య నాగభూషణ చారి, నవీన్ కుమార్, మల్కాజ్గిరి పార్లమెంట్ అధ్యక్షులు మురళి యాదవ్, జిల్లా నియోజకవర్గ నాయకులు,, అక్కల రాజు గౌడ్, పాండుగౌడ్ రాయుడు, నమస్తే తెలంగాణ బాపు కొలిపాక వెంకట్, బాన్సువాడ వెంకట్ ఎర్రోళ్ల బాబు ఎర్రోళ్ల కృష్ణ ఎర్రం పెంటయ్య వీరేడ్ శివకుమార్ పిట్ల శివకుమార్ పక్కనే పాండురంగం బిక్షపతి యాకూబ్ శ్రీనివాస్ ప్రసాద్,, రామకృష్ణ, బబ్బి కాంత్, జవహర్ నగర్ నాయకులు, గుమ్మడి వెల్లి సత్యనారాయణ, పోరండ్ల యాదగిరి, పెద్ది రమేష్,తుని రమేష్ చారి, తుటి శ్రీనివాస్ వెంకటకృష్ణ, లక్ష్మణ్, మధు, ప్రశాంత్ నరేష్ చారి, రాము పురేందర్ శ్రీధర్, పందిరి శ్రీనివాసులు, కిట్టు వంశీ, రాజు రాజేందర్ కుమార్, నాగేందర్ అబ్దుల్, మల్లేష్ నర్ర శ్రీనివాసరెడ్డి శివకుమార్, సందీప్ శ్రీనివాస్, కనకయ్య, వెంకట్ కుమారస్వామి, నరేష్ జి ఎన్ కిషోర్ మంద స్వామి దాస్, నవీన్ చారి అరుణ్ శ్రీధర్ మే రోజు రామబ్రహ్మం బుచ్చిరెడ్డి మల్లేష్ గౌడ్ రఘు,,యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు

# జీడిమెట్ల నివాసితుల నిరసన ఫాక్స్ సాగర్ నాలా వంతెన నిర్మాణ రూపకల్పనలో మార్పులు చేయాలని డిమాండ్

- వంతెన నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జీడిమెట్ల ప్రాంతంలోని షాపూర్ నగర్ నుంచి జీడిమెట్ల మెయిన్ రోడ్ వరకు ఉన్న పైప్‌లైన్ రోడ్డుపై, ఫాక్స్ సాగర్ సర్‌ప్లస్ నాలా వెంబడి జి హెచ్ ఎం సి చేపట్టిన ఈ పి సి కాంట్రాక్ట్ ప్రకారం ప్రతిపాదించిన వంతెన నిర్మాణ రూపకల్పనపై స్థానిక నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ఉన్న రోడ్ వెడల్పు ఇప్పటికే 60 అడుగులు ఉండగా, కొత్తగా ప్రతిపాదించిన వంతెనను 50 అడుగుల వెడల్పుతో డబుల్ బ్రిడ్జ్‌గా నిర్మించాల్సిన అవసరం లేదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. డబుల్ బ్రిడ్జ్‌కు బదులుగా, ఒకే 50 అడుగుల వెడల్పుతో నేరుగా (స్ట్రైట్ అలైన్‌మెంట్‌లో) వంతెన నిర్మిస్తే సరిపోతుందని వారు సూచిస్తున్నారు. ప్రస్తుత రూపకల్పన వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాస గృహాలు మరియు ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే, ప్రతిపాదిత డిజైన్‌లో సర్వీస్ రోడ్డును కేవలం 4.5 మీటర్ల వెడల్పుకు పరిమితం చేయడం వల్ల సురక్షితమైన ద్విమార్గ వాహన రాకపోకలకు అవరోధం ఏర్పడుతుందని నివాసితులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఫైర్ ట్రక్కులు, అంబులెన్సులు, స్కూల్ బస్సులు వంటి అత్యవసర సేవల వాహనాలు వెళ్లడం అత్యంత కష్టతరంగా మారుతుందని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి స్టీల్ గిర్డర్ బ్రిడ్జ్ నిర్మాణం వల్ల ప్రజాధనం వృథా కావడమే కాకుండా, శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం పెరిగి స్థానిక పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఫాక్స్ సాగర్ నాలా దిగువన సుచిత్ర జంక్షన్ వద్ద ఉన్న విధంగా, ఇక్కడ కూడా గ్రౌండ్ లెవల్ వద్ద సరళమైన వంతెనను నిర్మించి రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 600 అపార్ట్మెంట్ కుటుంబాల భద్రతతో పాటు,



చుట్టుపక్కల ఉన్న చిన్న వ్యాపారాల జీవనాధారాన్ని దృష్టిలో ఉంచుకుని, సంభంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రభావిత నివాసితులతో బహిరంగ సభ నిర్వహించాలని, ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాతే వంతెన నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ అంశంపై స్పందించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ మరియు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి సంఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించి, వంతెన ప్రస్తుత రూపకల్పన వల్ల స్థానిక ప్రజలకు కలిగే ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకొని, నివాసితుల అభ్యంతరాలు మరియు సూచనలను శ్రద్ధగా వినడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి, గిరివర్ధన్ రెడ్డి,కార్పొరేటర్ రావుల శేషగిరి,మాజీ కార్యవర్గ సభ్యులు ఎం.ఎస్.వాసు,జిల్లా ఉపాధ్యక్షులు గరిగే శేఖర్ ముదిరాజ్, సాయి ప్రతాప్,జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు విజయందర్ రెడ్డి,సతీష్ చక్రవర్తి,అరవింద్, సతీష్ గౌడ్,ఎశ్వంత్,శ్రవణ్ బోస్,శ్యామ్ కిరణ్ రెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా చేసినా..విజయం తనదే దానం నాగేందర్ ఆసక్తికర కామెంట్

**హైదరాబాద్,డిసెంబరు27 నీలగిరి వార్త ప్రతినిధి**

రాజీనామా అంశం, ఉపఎన్నికల్లో పోటీ చేయడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను పోటీ చేయాల్సి వస్తే మళ్లీ విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో ఆయన సమావేశమై మాట్లాడారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు ధైర్యం ఉందని.. అది కార్యకర్తల ద్వారా వచ్చిందని చెప్పారు. కార్యకర్తల అండతోనే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినట్లు చెప్పారు. ఉపఎన్నిక వస్తే మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సీఎం పదవికి గౌరవం ఇవ్వడం మరిచింది బీఆర్ఎస్ నేతలే అని విమర్శించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడింది ఆ పార్టీ వాళ్లేనని మండిపడ్డారు. విమర్శలు చేస్తే.. ప్రతివిమర్శలూ ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గాన్ని మరో కొండంగల్ గా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

గ్రామాలలో అభివృద్ధిని పరుగులు పెట్టించాలని నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మరియు వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కుందురు రఘువీర్ రెడ్డి తో కలిసి పాల్గొని,నూతన సర్పంచులను,శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామాల నూతన పాలకవర్గాలకు సూచించారు.

నిత్యం గ్రామాల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు.
ప్రజలు ఇచ్చిన గుర్తింపును నిలబెట్టుకోవాలన్నారు. గ్రామాభివృద్ధి చేయడంతో పాటు పల్లెల్లో పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలన్నారు.
ప్రజా ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ప్రజల సంతోషమే లక్ష్యంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని, త్వరలో మిగిలిన హామీల్ని కూడా అమలు చేస్తామన్నారు.



దేవరకొండ నియోజకవర్గంలో జరిగిన మూడోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్నినిలబెట్టుకుందని తెలిపారు. 180చోట్ల అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు గెలుపొందగా, 50స్థానాల్లో బీజేపీ, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని చెప్పారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, నూతన సర్పంచులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ జిల్లా కమిటీ కూర్పు

- బిఆర్ఎస్ లో కమిటీలు లేకుండానే గులాంగిరి - ఆ ముగ్గురిని మించిన తిమింగలం సూర్యాపేటలో జగదీశ్ రెడ్డి
- పిసిసి పరిశీలకులు బిజ్జి శత్రు రావు, మానాల మోహన్ రెడ్డి
- వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్
- డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య

నీలగిరి వార్త, సూర్యాపేట:-

కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటుపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయని అన్ని మండలాల నుంచి డిసిసి కార్యవర్గ ఎన్నిక కూర్పు చేస్తున్నామని పీసీసీ పరిశీలకులు బిజ్జి చత్రురావు,మానాల మోహన్ రెడ్డి లు అన్నారు. శనివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రెడ్ హౌస్) లో ఏర్పాటు చేసిన డిసిసి నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జనవరి ఒకటో తేదీ వరకు జిల్లా కమిటీ పూర్తి అవుతుందని పదవులు రానివారు సహకరించి కార్యవర్గానికి బాసటగా నిలవాలన్నారు. అందరి సహకారంతోనే సూర్యాపేట జిల్లాలో అత్యధిక గ్రామపంచాయతీ స్థానాలను గెలుపొందామని ఈ విజయంలో గెలుపొందిన వారి కంటే గెలుపుకు కృషిచేసిన వారికే ధన్యవాదాలు తెలుపుతామన్నారు. నియోజకవర్గంలో రెండు ఉపాధ్యక్షులు, నాలుగు జనరల్ సెక్రటరీలు, మండ లానికో సెక్రటరీ నియమించి డిసిసి కమిటీని పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయిలో నేతలను బలోపేతం చేసే దిశగా అన్ని మండలాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ కమిటీలు వేయకుండా కార్యకర్తలతో గులాం గిరి చేయించుకుందన్నారు. మన పార్టీకి అన్ని రకాల కార్యవర్గాలు ఉన్నాయని ప్రజాస్వామ్య బద్ధంగా కాంగ్రెస్ ప్రజల్లోకి వెళుతుందన్నారు. నూతన కార్యవర్గం అందరిని కలుపుకొని పనిచేస్తూ రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలి అన్నారు. పదవులు రాలేదని



బాధపడవద్దని కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఎలాంటి అవకాశాలు వస్తాయో ఎవరు చెప్పలేరని అన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముఖ్యంగా మహిళలకు 20% పదవులు కేటాయించ నున్నట్లు తెలిపారు. గత పది ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబ సభ్యులతో కుటుంబ పాలన కొనసాగించాడన్నారు. లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని సయానా ఆయన కుమార్తె చెప్పిందని తెలిపారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులే కాకుండా వారి కుటుంబ సభ్యుడిగా ఉండే మరో తిమింగలం సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ప్రతి కార్యకర్త విజయమని పదవులు రాని వారు అధైర్య పడకుండా శక్తి వంచన లేకుండా పనిచేసే పార్టీ పటిష్టతను పెంపొందించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాద ప్రగడ కిషన్ రావు, మాజి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, వీరన్న నాయక్, అబ్దుల్ రహీమ్, వేములకొండ పద్మ, పందిరి మల్లేష్, శనగాని రాంబాబు గౌడ్, ఆలేటి మాణిక్యం, గడ్డం వెంకన్న, నీడ్స్ సాజిద్, కనుకు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఒకే రకమైన అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి

## - ప్రభుత్వం తీసుకొచ్చిన అసంబద్ధమైన జీవో 252 ని సవరించాలి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ముగిసిన రెండు సంవత్సరాల తరవాత నూతన నిబంధనల పేరిట తీసుకొచ్చిన జీవో 252 జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా రూపకల్పన చేశారని టియుడబ్ల్యుజె(హెచ్-143)జిల్లా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య యాదవ్ విమర్శించారు. జర్నలిస్టుల అక్రిడేషన్ కోసం తీసుకొచ్చిన నూతన జీవో 252 ని వ్యతిరేకిస్తూ శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్యాయం చేసే విధంగా ఈ జీవోని తీసుకురావడాన్ని టియు డబ్ల్యుజె( హెచ్- 143) తీవ్రంగా వ్యతిరేకి స్తోందన్నారు. గతంలో డెస్క్ జర్నలిస్టులు, సాధారణ జర్నలిస్టులకు అందరికి ఒకే విధంగా ఉన్న అక్రిడిటేషన్ కార్డుల స్థానంలో తాజాగా డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డు, సాధారణ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు పేరిట జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా నూతన జీవో ఉందన్నారు. ఏ కార్డుతో ఏ ప్రయోజనం ఉంటుందో స్పష్టత ఇవ్వక పోవడం, గతంలో ఉన్న సంఖ్య కంటే తక్కువగా తాజా జీవో ద్వారా అక్రిడిటేషన్ కార్డులను కుదించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు అయోమయంగా ఉన్న జీవోని 252 ని జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉండేలా తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు.



అనంతరం కార్యాలయ ఏవోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు గుండా శ్రీనివాస్ గుప్తా, హరి కిషన్, బొజ్జ ఎడ్వర్డ్, చల్లా చంద్ర శేఖర్, ఊటుకూరి రవీందర్, రాపర్తి మహేష్, పెద్దింటి శ్యాంసుందర్ రెడ్డి, గుణగంటి సురేష్, అమరగాని నాగేందర్, వల్దాస్ ప్రవీణ్,ఫణీంద్ర,సైదిరెడ్డి, చారి, యాకయ్య, పురుషోత్తం, అయినాల శ్రీనివాస్,వీరన్న నాయక్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కోలు ముంతల్ పహాడ్ సర్పంచ్ ఉప సర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే ఎంపీ

- సర్పంచ్ రామావత్ సరస్వతి రవి నాయక్ ను సన్మానించిన - ఎమ్మెల్యే ఎంపీ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి యువ సర్పంచ్ రామావత్ సరస్వతి రవి నాయక్ కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ సిపిఐ పార్టీ బలపరిచిన నూతన సర్పంచులను శనివారం స్థానిక శివ సాయి గార్డెన్లో జ్ఞాపికలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోలుముంతల్ పహాడ్ సర్పంచ్ రమావత్ సరస్వతి రవి నాయక్. ఉప సర్పంచ్ దేరంగుల వెంకటేశ్వర్లు ఉద్దేశించి మాట్లాడుతూ గతంలోనే కాంగ్రెస్ పార్టీ సర్పంచుగా ప్రజల ఆశీర్వాదం పొందిన రవి నాయక్ తిరిగి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా ఎన్నిక అయ్యారని తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఎదురులేని నాయకుడిగా ఎదుగుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు. మంచి పేరు సంపాదించాలని ఆయన తెలిపారు. ప్రజల కోసం పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.



# సూర్య తండ సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన ఎమ్మెల్యే ఎంపీ

- తాను పుట్టిన గ్రామపంచాయతీ - ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలి - సర్పంచ్ కు సూచించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

గ్రామ పంచాయితీలను అభివృద్ధి పరుచుకున్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ , నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డిఅన్నారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సిపిఐ బలపరిచిన నూతన సర్పంచ్ ఉపసర్పంచ్ లను శనివారం స్థానిక సాయి శివ గార్డెన్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని ఎమ్మెల్యే సొంత గ్రామమైన సూర్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నేనావత్ కవిత లచ్చిరాం నాయక్ ఉపసర్పంచ్ కోర్ర రవీందర్ నాయక్ లను శనివారం జ్ఞాపికలను అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన గ్రామపంచాయతీ ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని నూతన సర్పంచుకు కోరినట్లు తెలిపారు. అందుకు తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.



# గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధనుర్మాస వ్రతాలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం ఈనెల 16 నుండి ప్రారంభమయింది. ధనుర్మాస వ్రతాలలో భాగంగా శనివారం దేవాలయంలో అంగరంగ వైభవంగా వందలాది మహిళలచే పురోహితుల మంత్రోచ్ఛరణలతో వ్రతాలను భక్తులచే నిర్వహించారు. తెల్లవారుజామున మహిళలు దేవాలయంలోని స్వామిని దర్శించుకుని ఇత్యాది పూజా కార్యక్రమాలు నిర్వహించి ధనుర్మాస వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ దేవాలయంలో నెల రోజులపాటు జరిగేటువంటి కార్యక్రమాలకు దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వచ్చే నెల జనవరి 14న గోదా రంగనాదుల కళ్యాణం నిర్వహించినట్లు తెలిపారు . కళ్యాణంలో పాల్గొను దంపతులు 5100 రుసుము చెల్లించినట్లయితే కళ్యాణంలో పాల్గొనిటకు అవకాశం కల్పించి వారికి స్వామి వారి శేషా వస్త్రములు ప్రసాదములు అందజేయడం జరుగుతుందని వారిని మహా ప్రసాద దాతలుగా పరిగణించబడతారని ఆలయ కమిటీ తెలిపారు.



# మర్రిచెట్టు తాండ సర్పంచ్ ఉప సర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే ఎంపీ

దేవరకొండ నీలగిరి వార్త

ప్రజల కోసం ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రథమ కర్తవ్యాన్ని నూతన సర్పంచ్ ఉపసర్పంచులు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నల్గొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిపిఐ పార్టీలు బలపరిచిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ ఆత్మీయ సన్మాన సభ ను శనివారం దేవరకొండలోని సాయి శివ గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మర్రిచెట్టు తాండ సర్పంచ్ నేనావత్ గీత జైలాల్, ఉప సర్పంచ్ మూడవత్ బాలు లను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం గ్రామపంచాయతీలఅభివృద్ధి కోసం కృషి చేస్తుందని ప్రజల కోసం ప్రజల మధ్యన ఉండి ప్రజాసేవను చేయాలని తెలిపారు.



# ముదిగొండ సర్పంచ్ ఉపసర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే ఎంపీ

- ముదిగొండ సర్పంచ్ ముంత విజయలక్ష్మి మల్లేష్ యాదవ్ ను
- సన్మానించిన ఎమ్మెల్యే ఎంపీ

దేవరకొండ నీలగిరి వార్త

గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సిపిఐ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను శనివారం స్థానిక శివ సాయి గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా ముదిగొండ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ముంత విజయలక్ష్మి మలేష్ యాదవులను తోపాటు ఉపసర్పంచ్ మల్లేపల్లి జీవన్ రెడ్డి లను జ్ఞాపికలను అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంపీ మాట్లాడుతూ నూతన సర్పంచులు కొత్త కొత్త ఆలోచనలతో ప్రజాభీష్ట మేరకు గ్రామంలో అభివృద్ధి కోసం కష్టపడి పనిచేయాలని తెలిపారు.



# గట్టుప్పల్ -పుట్టపాక రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి - మాజీ జడ్పీటీసి కర్నాటి వెంకటేశం

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 27:



గట్టుప్పల్ నుంచి పుట్టపాక వరకు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని మాజీ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సంవత్సరాల క్రితం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో కోటి ముప్పై తొమ్మిది లక్షల రూపాయలు(1.39కోట్లు) పంచాయతీ రాజ్ నిధుల నుంచి మంజూరయ్యాయి. గట్టుప్పల్ నుంచి పుట్టపాక, తెరట్ పల్లి నుంచి నామపురం, కొండాపురం నుంచి కొంపెల్లి రోడ్లకు ఒకే ప్యాకేజీలో శశాంక్ కు కాంట్రాక్టు ఇచ్చారు. కానీ గట్టుపల్ - పుట్టపాక రోడ్డును పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ రోడ్డును ఆర్అండ్ బీ కి మార్చే ప్రయత్నం చేస్తున్నారని, గత కొన్ని నెలలుగా ఊహగానాలు వస్తున్నాయే తప్ప మార్చే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. స్థానిక నాయకులు చొరవ తీసుకొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## తాటి కోల్ సర్పంచ్ ఉప సర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే ఎంపీ

- అత్యధిక మెజారిటీ సాధించిన తాటి కోలు సర్పంచ్
- శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎంపీ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గంలోని స్థానిక సంస్థ ఎన్నికల్లో దేవరకొండ మండలంలోని తాటి కోల్ గ్రామపంచాయతీ సర్పంచ్ చామల విజయ్ సమీప అభ్యర్థి పై అత్యధిక మెజారిటీ సాధించడం శుభ పరిణామమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ సిపిఐ పార్టీ బలపరిచిన గెలిచిన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం సభ స్థానిక సాయి శివ గార్డెన్ లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాటి కోలు గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నలగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి లు సర్పంచ్ చామల విజయ్ ఉపసర్పంచ్ సురేష్ లకు జ్ఞాపికను అందించి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల మధ్యన ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిజమైన నికార్సైన యువ సర్పంచ్ చామల విజయ్ అని తెలిపారు. అత్యధిక మెజారిటీని సాధించడంతో ఆయన స్థానాన్ని మరింత పెంపొందించుకోగలిగారని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీకి మంచి పునాది అని తెలిపారు. భవిష్యత్తులో సైతం తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.



## చందంపేట సర్పంచ్ ఉప సర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే ఎంపీ

- ఏకగ్రీవ సర్పంచ్ సాదిక్ ను సన్మానించిన ఎమ్మెల్యే ఎంపీ

ప్రజలు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు పట్టంకట్టి చందంపేట గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఏకగ్రీవం చేయడం ఒక చారిత్రాత్మకమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ సిపిఐ పార్టీ బలపరిచిన నూతన సర్పంచుల ఉపసర్పంచ్ వార్డ్ సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం శనివారం స్థానిక శివ సాయి గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంపీ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ చందంపేట కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని తాను జడ్పిటిసిగా ఎన్నికయింది కూడా చందంపేటనే అని తెలిపారు. చందంపేట గ్రామం అంటే తనకు ఎంతో అభిమానం అని తెలిపారు. తనపై నమ్మకంతో చందంపేట సర్పంచ్ సాదిక్ ను ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు తన పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాదిక్ ను ఉప సర్పంచ్ జబ్బు శ్రీశైలముకు జ్ఞాపిక అందజేసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.



## నట్టల నివారణ మందును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- తాడువాయి గ్రామసర్పంచ్ కోలిశెట్టి,రాంబాయమ్మ బుచ్చిపాపయ్య.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 27**

మునగాల:ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ కొలిశేట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య అన్నారు. మండలంలో తాడ్వాయి గ్రామంలో పశువు వైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నట్టల నివారణతో జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ మందు ద్వారా మరణాలు తగ్గి, జీవాల ఆరోగ్యం మెరుగుతుపడుతుందని తెలిపారు. అనంతరం రైతులకు నట్టల నివారణ మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువు వైద్యాధికారి ఇ భాస్కర్,ఉప సర్పంచ్ సైదులు, వార్డు సభ్యులు లాలమ్మ,జిల్లేపల్లి సుమన్, పేరాల మైసయ్య, కందుల లింగయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు,జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,సైదమ్మ, సాంబయ్య, మళోత్ బిక్షం, గోపాలమిత్ర మాతంగి సైదులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## శీతాకాలపు ప్రత్యేకశిబిరం,జాతీయ సేవాపథకం ఎన్.ఎస్. ఎస్. ను సందర్శించిన ఎంపీడీవో కుంటల,రమేష్ దీన్ దయాల్

- ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా విద్యార్థులు సేవాకార్యక్రమాలు చేయడంఅభినందనీయం
- నరసింహపురం గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 27**

మునగాల:కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలోని ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం శనివారం కూడా కొనసాగింది. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని మునగాల మండల ఎం.డి.ఓ. కె.రమేష్ దీన్ దయాల్, సందర్శించారు.ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగినసమావేశంలో ఆయన మాట్లాడుతూ,జాతీయ సేవాపథకం ద్వారాశారీరక, మానసిక,సామాజిక దృఢత్వం విద్యార్థులకు చేకూరుతుందని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక దృఢత్వం ద్వారా విద్యార్థులు ఏకాగ్రతను పొందగలు గుతారని ఆయన అన్నారు.గ్రామంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన పరిశీలించి ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లను అభినం దించారు.శనివారం సేవాకార్యక్రమాలలో భాగంగా గ్రామంలో నిన్న తీసిన కాలువలలోని మట్టిని ట్రాక్టర్ల ద్వారాబయటికి తరలించడం,దేవాలయానికి ఆనుకొని ఉన్న కోనేరు చుట్టూ ఉన్న కంపచెట్లను,చెత్త చెదారంను తొలగించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామపంచా యతీ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, వార్డుసభ్యులు మీసాల బిక్షం,పచ్చిపాల నరేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.






## రాజేష్ కుటుంబానికి మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అండగా ఉంటుంది

- చిలుకూరు ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలి
- మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డపుకు మల్లయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 27**

మునగాల:కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు డపుకు మల్లయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం కోదాడ పట్టణంలోని రాజేష్ నివాసానికి సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, నుంచి మాదిగ న్యాయవాదులు వెళ్లి తల్లి లలితమ్మను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ రూరల్ సీఐ ప్రతాప లింగం పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయడం జరిగిందని అదేవిధంగా చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి పై కేసు నమోదు చేసినప్పటికీ నేటి వరకు సస్పెండ్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు.వెంటనే సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజేష్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలు అన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలుపుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి అరెస్టు అధికారికంగా ప్రకటించేంతవరకు నిరసన దీక్షలు, ధర్నాలు రాస్తారోకాలు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి , ఆధ్వర్యంలో కొనసాగుతాయని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో వారి వెంట ఎంఎస్పి జిల్లాఅధికార ప్రతినిధి, ఏపూరి రాజు మాదిగ, కోదాడ అధ్యక్షులు దిరిశనపు దావీద్, న్యాయవాదులు మందుల శ్రీనివాస్, మీసాల శ్రీనివాస్,నవీన్,అంజిబాబు, వంశీ, కర్ల రాజేష్ తమ్ముడు కర్ల కమల్, కుడుముల వెంకటయ్య, యేసుపొంగు కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.





## త్వరలోనే నీటిసమస్యలు తీర్చి "ప్రతిఇంటికి నీటి సరఫరా చేస్తా

- కృష్ణానగర్ గ్రామసర్పంచ్ బేతం లలిత రామ్ రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 27**

మునగాల: మండల పరిధిలోని కృష్ణా నగర్ గ్రామంలో,ప్రతి ఇంటికి నీటి సరఫరా చేస్తానని సర్పంచ్ బేతం లలితా రామ్ రెడ్డి అన్నారు, శనివారం మండల పరిధిలోని కృష్ణా నగర్ గ్రామంలో డ్రైనేజీలో చెత్తను తొలగించి మాట్లాడారు, గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉన్నదని త్వరలో నా సొంత ఖర్చులతో నాగార్జునసాగర్ ఎడమ కాలవ నుండి పైపులైను ద్వారా గ్రామంలోకి ప్రతి ఇంటికి నీటి సరఫరా చేస్తాననిఅన్నారు,కొన్ని డ్రైనేజీలు పూడిపొయడంతో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో కొత్త డ్రైనేజీలకు నిధులను మంజూరు చేపించి పనులను చేపడతానని అన్నారు,గట్టుపై ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంకు రహదారి నుండి గట్టు వరకు మట్టిని పోయించి దారిని బాగు చేస్తానని అన్నారు,ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు నాయకులు నూక బత్తిని మధు, భూక్య లింగా,వెంకటేశ్వర్లు, గురవయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సహకార సంఘాల కమిటీలకు ప్రభుత్వం నామినేట్ చేయాలనే ప్రభుత్వం ఆలోచన విరమించుకోవాలి

తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 27**




మునగాల:ప్రాథమిక సహకార సంఘాలు, జిల్లాకేంద్రసహకార సంస్థలకు ప్రభుత్వం కార్యకర్తలను నామినేట్ చేసి పాలక మండల్లను నియమించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేద రమెట్ల వెంకటేశ్వరరావు కోరారు, శని వారం మున గాల మండల కేంద్రంలోని సుందరయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నప్రాథమిక వ్యవసాయసహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్) జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి ) లకు ప్రస్తుత వ్యవసాయ మార్కెట్ కమిటీల తరహాలో నియామ కాలను జరుపుతాము అనడంలో అర్థం లేదన్నారు. రైతులు సమిష్టి గా నిర్వహించే సోసైటి ల పాలకమండలి ఇప్పటి వరకు రైతుసభ్యులు తమ ప్రతినిధులను ఎన్నికలద్వారా ఎంపిక జరుగుతుంది అని నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలను నామినేట్ చేసి సహాకార వ్యవస్థను ధ్వంసం చేయుటకు ప్రయాత్నాలు చేయడం అప్రజాస్వామికం అన్నారు.ఎన్నికల ఖర్చులు, గొడవలు నివారణకే ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నామని చెప్పటం సహేతుకం కాదన్నారు. పాతపద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ మహిళా నాయకురాలు పసుపులేటి శ్రీలత ఇంట్లో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు పొంగులేటి

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా కాంగ్రెస్ మహిళా నాయకురాలు పసుపులేటి శ్రీలత ఇంట్లో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు ఆయన హాజరయ్యారు.ఈసందర్భంగా శ్రీలత కుటుంబ సభ్యులు ఆయన్ను శాలువా తో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతోమాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు,నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ మద్దినేని మహేష్,వార్డ్ మెంబర్ కూరాకుల ప్రమీల,స్థానిక నాయకులు చిన్నంచెట్టి రాంబాబు,కూరాకుల నాగేశ్వరరావు,వంగవీటి రవి, కొండబాల రాంబాబు,వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య,మైసా శంకర్ తదితరులు పాల్గొన్నారు..



# జర్నలిస్టుకు అన్యాయం చేస్తే సహించేది లేదు

**- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ**

**- ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 27:**

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 వల్ల రాష్ట్రంలోని పదివేల మంది జర్నలిస్టులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని, అటువంటి జీవోను తక్షణమే సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు అకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. నూతన అక్రిడేషన్ లకు సంబంధించి జారీ చేసిన జీవో 252 ను సవరించాలని పాత జీవోను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట టి యు డబ్ల్యూ జె (టి జే ఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు అకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల జారీ చేసిన జీవో ఫలితంగా రాష్ట్రంలో పదివేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందకుండా పోయే ప్రమాదం ఉందని, పాత జీవో వల్ల వేలాదిమంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు సక్రమంగా అందాయ అని, జర్నలిస్టుల మధ్య బేధాభిప్రాయాలు చూపిస్తూ అక్రిడేషన్లకు కోత విధించే విధానం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. గతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం పెద్ద పేపర్లకు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు, 4 కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేసే వారిని, ప్రస్తుతం జీవో నెం. 252 ద్వారా ఈ సంఖ్యను 12 కరస్పాండెంట్లు, 12 డెస్క్ జర్నలిస్టులు, 3 కెమెరామెన్లకు తగ్గించడం బాధాకరం అన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఈ తరహా పత్రికలు, శాటిలైట్ ఛానళ్లకు కోత విధించడం ఆవేదన కలిగిస్తుందన్నారు. ప్రసారాలు జరుగుతున్న ప్రతి జిల్లాలో గతంలో 4 అక్రిడిటేషన్లు ఇచ్చేవారని, ఇప్పుడు ఒకే జిల్లాలో కేవలం 2 అక్రిడి టేషన్లు మాత్రమే ఇస్తామని పేర్కొనడం అనేక మంది జర్నలిస్టుల పై ప్రభావం చూపుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంతి రెడ్డి, కె . హరీష్ , ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, తదితరులు మాట్లాడుతూ.. ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ 'మీడియా కార్డు' పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు, అసంతృప్తికి దారితీస్తోందని,ఇది ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. తక్షణమే 252 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు జర్నలిస్టుల బృందం వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, మందటివెంకటరమణ,కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు నేతలు శ్రీధర్ శర్మ, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, పానకాల రావు, జీవన్ రెడ్డి, కరీష అశోక్, తిరుపతిరావు, జై కిసాన్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, సాయి, నరేష్ ,రోజా, మోహన్, కళ్యాణ్, నల్లమోతు శ్రీనివాస్, ఉల్లోజు రమేష్, శేఖర్, రవీందర్, వి5యాదగిరి, హుస్సేన్, శంకర్, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పాశం వెంకటేశ్వర్లు, మహేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రక్రియ: సప్తపదులు

రచన: కట్టెకోల చిన నరసయ్య
చరవాణి: 9951260316



భారముజి
ఘోరముజి
పూలదండకు ఆధారమై దండలో
దాగిన దారము

నరముజి
కరముజి
గురువులు ఎంత చెప్పినా
మనమెందుకో మారము

దారముజి
హోరముజి
అభివృద్ధి పేరుతో అడవులను
నరికడం ఘోరము

బేరముజి
నేరముజి
అలలకు స్వాగతం పలుకుతున్న
సముద్ర తీరము

కవనం
పవనం
అంతస్తులపై అంతస్తులు ఆకాశాన్నంటుతుందా అంతస్తుల భవనం

# పెన్షనర్లకు కనీస పెన్షన్ 9000 రూపాయలు చెల్లించాలి

**- మహాసభలో మాట్లాడుతున్న టిఎపిఆర్పిఎ రాష్ట ఉపాధ్యక్షుడు కే వైకుంఠరావు**

**- మహాసభకు హాజరైన ప్రతినిధులు**

**- పెన్షనర్ల సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలి**

**- ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట ఉపాధ్యక్షుడు కే వైకుంఠరావు**

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ప్రభుత్వం ఈపీఎస్– 95 పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 9000 రూపాయలు చెల్లించి ఆదుకోవాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే వైకుంఠరావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో ఆల్ పెన్సనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ ఆరవ మహాసభ డివిజన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం తన నిరంకుశ ధోరణితో పెన్షనర్లకు వ్యతిరేకంగా అనేక రకాల బిల్లులు తీసుకొస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. డివిడెండ్ పాలసీ ద్వారా ఈపీఎస్ పెన్షన్ను 2014 నకు ముందు 2014 తర్వాత అని విడదీసి 2014 ముందు పెన్షన్ దారులకు కేవలం 1000 రూపాయల పెన్షన్ను పరిమితం చేసి 2014 తర్వాత వారికి నిజ వేతనాల మీద పెన్షన్ను అంగీకరించి ఆ విషయంలో కూడా అనేక అడ్డంకులు కల్పించి కొంత మందికి మాత్రమే పరిమితం చేయడం జరిగిందన్నారు. సరైన కమ్యూనికేషన్ ఇవ్వకుండా అతి తక్కువ మందికి మాత్రమే వర్తింపజేస్తూ ఎక్కువ మందికి నిజ వేతనాలపై ఇచ్చేందుకు నిరాకరించారన్నారు. ఆర్ సి గుప్తా తీసుకొచ్చిన తీర్పును అమలు చేయకుండా ప్రభుత్వం అడ్డుపడటం వలన అనేకమంది పెన్షనర్లు అర్హతను కోల్పోతున్నారన్నారు. పెన్షన్ వాలిడేషన్ బిల్లు తీసుకువచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల మీద కత్తి వేలాడదీస్తుందని విమర్శించారు. 2004 లో సిపిసిని తీసుకొచ్చి వారిని విడదీసి 2026 నుండి వచ్చే పెన్షనర్లకు మాత్రమే పెన్షన్ పెరుగుదల వర్తించేలా చేసి వేతన పెరుగుదల పెన్షనర్లకు లేకుండా చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మన అసోసియేషన్ చేసే పోరాటాలలో పెన్షనర్లు పాల్గొనకుండా అడ్డుకుంటుందన్నారు. యూట్యూబ్ ద్వారా అనేక వీడియోలు సృష్టించి ఫోన్లో గూగుల్ ఓపెన్ చేయగానే పెన్షనర్లకు 7500 రూపాయలు పెంచి నట్లుగా బోగస్ ప్రచారం చేస్తుందని విమర్శించారు. నేషనల్ యాజిటేషన్ పేరుతో ఒక నాయకుడిని మనకు వ్యతిరేకంగా ప్రోత్సహించి పెన్షనర్లు పోరాటాలకు వెళ్లకుండా ఆయన చేత కొన్ని కార్యక్రమాలు జరిపించి మన పోరాట కార్యక్రమాలను నిరుత్సాహ పరుస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు కల్పించిన అన్నింటినీ ఎదుర్కొని నిరంతరం ఉద్యమిస్తూ కనీస పెన్షన్ సాధించేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వల్లంచెట్ల భాస్కరరావు, అధ్యక్షులుగా ఏటుకూరి రామారావు, ఉపాధ్యక్షులుగా మానుకొండ దుర్గారావు, వి జనార్ధన్ రెడ్డి, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చిట్ల భాస్కర్ రెడ్డి, కార్యదర్శులుగా మంకెనపల్లి నరసింహారావు, కే నాగేశ్వరరావు, కె వెంకటేశ్వర్లు, కోశాధికారిగా దాసరి స్వామినాథం, కమిటీ సభ్యులుగా ఎన్ జనార్ధన్ రావు, ఈ కోదండ రామారావు, పి భాస్కరరావు, టి రామయ్య, కే సురేందర్ రెడ్డి, పి సీతారామరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బి రామారావు, జిల్లా అధ్యక్షుడు కళ్యాణం నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి వీరభద్రం, పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి చిట్ల భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నేలకొండపల్లి ఎస్టిఓ మోదుగు వేలాద్రి, వల్లంచెట్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




# నేడు 'ఓల్గా'కు పౌర సన్మానం

**- స్వేచ్ఛావరణం నిర్వాహకురాలు సుమతి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిశెంబర్ 27**



నేడు ఖమ్మంలోని వేదిక ఫంక్షన్ హాల్‌లో ప్రముఖ సాహతీవేత్త, కవయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమి మహిళా అవార్డు గ్రహీత, ఓల్గాకు అభినందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్వేఛ్చావరణం నిర్వహకురాలు సుమతి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ అభినందన కార్యక్రమానికి ప్రముఖ సాహితీ వేత్తలు మృణాళిని, కాత్యాయని విద్మహే, ప్రతిమ, పాటిబండ్ల రజని హాజరు కానున్నట్లు తెలిపారు. తొలుత 'ఓల్గా తీరం' పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరిస్తారని, ఓల్గా రచనలపై ఎగ్జిబిషన్ ప్రారంభిస్తారని తెలిపారు. అతిథుల సందేశాల అనంతరం ఓల్గా రచనలతో కూడిన నృత్యరూపకాన్ని ప్రదర్శించనునట్లు తెలిపారు. ఇప్పటికే ఓల్గా రచనలపై పలు కాలేజీల విద్యార్థులకు పోటీలు నిర్వహిచామని, మధ్యాహ్నం సెషన్‌లో విజేతలకు బహుమతులు అందచేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంలోని అన్ని సాహితీ సంస్థలు సహకరిస్తున్నాయని తెలిపారు. అన్ని రంగాల్లోని మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపార. సమాజం కోసం నిరంతరం సేవ చేస్తున్న ఓల్గా 75వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

# శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే

**- ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు దేవాలయ ధర్మదాయ శాఖ మంత్రి ని.**

**- ఆహ్వానించిన దేవాలయ ఈవో కిషన్ రావు, చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దేవాదాయ ధర్మాదాయ శాఖ , శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి ఆలయం , రామన్న పేట, బట్టల బజార్ వరంగల్ లో దివి 30-12-2025 మంగళ వారం ముక్కోటి ఏకాదశి ఉత్చవాలకు విచ్చేయ వలసినదిగా దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ ని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో కలిసి ఆలయ ఈ .ఓ, కిషన్ రావు చైర్మన్ పరాశరం శ్రీనివాసా చార్యులు ఆహ్వానించారు.



# డెస్క్ జర్నలిస్టుల సమస్య పరిష్కరిస్తాం

**- డీజేఎఫ్ టీ నేతలకు మంత్రి పొంగులేటి హామీ**

**- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నేతృత్వంలో వినతి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 27:**

డెస్క్ జర్నలిస్టులకూ గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేలా చూస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ సభ్యులు, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు సంయుక్తంగా శనివారం మహబూబాబాద్ లో మంత్రికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యలను డీజేఎఫ్ టీ నేతలతో కలిసి టీడబ్ల్యూజేఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు సాగర్ దువ్వా, స్టేట్ కౌన్సిల్ సభ్యులు నాగేందర్ రెడ్డి వివరించారు. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) అడహక్ కమిటీ కన్వీనర్ కాంకూరి వెంకటేశ్వరరావు, కో- కన్వీనర్లు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, వంశీ, శాబాద్ కరుణాకర్ రెడ్డి, నాయకులు వెంకటప్పయ్య, వీరభద్రాచారి, బాలకృష్ణ, అశోక్, కరుణాకర్, టీడబ్ల్యూజేఎఫ జిల్లా కమిటీ సభ్యులు యాస లక్ష్మారెడ్డి తదితరులున్నారు.



# జర్నలిస్టుల హక్కుల సాధన పోరాటాలకు సంపూర్ణ మద్దతు

**- టి. సంతోష్ చక్రవర్తి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 27 :**

తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్%-%252 ద్వారా అర్హులైన వేలాది జర్నలిస్టులకు అన్యాయం జరిగే పరిస్థితి నెలకొందని, ఆ జీవోను తక్షణమే సవరించి ప్రతి అర్హుడైన జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టు సంఘాలు నిర్వహించిన ధర్నా కార్యక్రమం అభినందనీయమని టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్నా అనంతరం జిల్లా పాలనాధికారికి వినతి పత్రం సమర్పించి జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు సంబంధిత జర్నలిస్టు సంఘాల నాయకులు, సభ్యులకు టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అక్రిడిటేషన్ అంశం జర్నలిస్టుల వృత్తి గౌరవం, జీవన భద్రతకు సంబంధించిన కీలక అంశమని, అందుకే ఈ పోరాటం సమిష్టిగా సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులందరినీ ఏకం చేయాల్సిన ఈ కీలక పోరాటంలో, తమ సంఘాన్ని ముందుగా ఆహ్వానించక పోయినప్పటికీ, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సాగుతున్న ఈ ఉద్యమానికి సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తున్నామని టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు ఇలాంటి ఉద్యమాలకు టిడబ్ల్యూజెఎఫ్ నైతికంగా, సంఘటితంగా మద్దతు కొనసాగిస్తుందని తెలిపారు

# అంగరంగ వైభవంగా తెలంగాణ రాష్ట్రస్థాయి జూడో పోటీలు

**- పేదరికనికి ఎప్పుడు క్రీడలు అడ్డు కాదు.**

**- బాలికలకు ఆత్మస్థైర్యాన్ని నింపే క్రీడా జూడో క్రీడ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని కెమిస్ట్రీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జూడో పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. అసోసియేషన్ అధ్యక్షులు కైలాసం యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా, 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు పేద- ధనిక అనే తేడాలు లేకుండా అందరినీ సమానంగా చూసే వేదికలని అన్నారు. క్రీడల ద్వారా స్నేహభావం, క్రమశిక్షణ, మానసిక దృఢత్వం పెరుగుతాయని, యువత భవిష్యత్‌ను సుస్థిరంగా తీర్చిదిద్దడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో క్రీడాకారులు ఎదిగి తెలంగాణకు ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ప్రత్యేకంగా జూడో క్రీడ బాలికలకు ఆత్మరక్షణతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు జూడోను అభ్యసించి క్రీడా రంగంలో ఉన్నత స్థాయికి చేరి, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పేద–బడుగు–బలహీన వర్గాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా క్రీడామండలి అధికారి అనిల్ కుమార్, తెలంగాణ జూడో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీజ్ ఫారుఖీ, ఉపాధ్యక్షురాలు బి. రమాదేవి, సంయుక్త కార్యదర్శులు దుపాకీ సంతోష్ కుమార్, బి.సాయిరాం యాదవ్, టెక్నికల్ కౌన్సిల్ చైర్మన్ చంద్రగిరి రాము, వివిధ జిల్లాల కార్యదర్శులు, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

- జెర్రిపోతుల సత్యనారాయణ నివాసంలో తేనీటికి విందుకు

హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని నివాసం లో ఏర్పాటు చేసిన తినేటి విందుకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన తేనీటి విందుని ఆయన స్వీకరించారు. అనంతరం సత్యనారాయణ కుటుంబ సభ్యులు భట్టి విక్రమార్క ను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఆనంతనగర్ లో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను వారు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ధనిక రాష్ట్రంలో ఉన్న సంపదను గత పాలకులు పంచకుండా ఎనిమిదిన్నర కోట్ల అప్పు చేశారని ఆయన విమర్శించారు. పది సంవత్సరాల పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని ఆయన మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం లో ప్రజల అవసరాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. రైతులకు దేశంలో ఎక్కడా లేని విధంగా ధాన్యానికి మద్దతు ధర తో పాటు బోనస్ ఇస్తున్నామని ఆయన తెలిపారు. రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి మండలం ఆనంతనగర్ లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ పేదవారి ముఖంలో చిరునవ్వు చూస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం లో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా75 శాతం మంది కాంగ్రెస్ సర్పంచ్ లను ఆశీర్వదించారని ఆయన అన్నారు. వచ్చే ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మద్దినేని మహేష్ కుమార్, గరిడేపల్లి రామారావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# 40వ డివిజన్లో శానిటేషన్, మలేరియా సిబ్బందికి ఉలెన్ కోట్లను

- స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి చేతుల మీదగా అందజేత

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నెల రోజుల నుండి విపరీతంగా చలిగాలి వీచడం వలన చలి పులి కి భయపడి ఇంట్లో నుండి ప్రజలు రాకున్న చలిపులికి భయపడకుండా తమ విధులు నెరవేర్చడానికి ఉదయమే పనులు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను మర్చిపోలేము అని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు శనివారం రోజున 40 వ డివిజన్లోని వార్డు కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఉలెన్ కోట్లను కార్పొరేటర్ మరుపల్ల రవి చేతుల మీదుగా అందజేశారు కరోనా కష్టకాలంలో వరంగల్ మహానగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్ సిబ్బంది మలేరియా సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమ విధులు నెరవేర్చినారన్నారు ఇటువంటి పారిశుద్ధ మలేరియా కార్మికులకు ప్రభుత్వం జీతాలు పెంచవలసిన అవసరం ఉందన్నారు ఈ చలికాలంలో మలేరియా హ ర్టికల్చర్ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఉలెన్ కోర్టులను ఇవ్వాలని వరంగల్ మహానగర పాల సంస్థ మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్పాయ్ లను మరుపల్ల రవి కోరి నారు ఈ కార్యక్రమంలో జవాన్లు కృష్ణ ఆదామ్ రమేష్ లు పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.



# వరంగల్‌లో ప్లాంట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలంటూ

- ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు లేఖ రాసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలో సుస్థిర సేంద్రీయ వ్యర్థాల నిర్వహణ కోసం కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆయిల్ ఇండియా లిమిటెడ్ (నోయిడా) చైర్మన్‌కు లేఖ రాశారు. విద్యా , వాణిజ్య కార్యకలాపాల విస్తరణతో వరంగల్ నగర జనాభా వేగంగా పెరుగుతోందని, దీని ఫలితంగా గృహాలు, హోటళ్లు, హాస్టళ్లు, విద్యాసంస్థలు, దేవాలయాలు, వాణిజ్య సంస్థల నుంచి భారీగా సేంద్రీయ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లేక ద్వారా వివరించారు. ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజుకు సుమారు 400 టన్నుల మున్సిపల్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, క్లస్టరింగ్ ద్వారా ఈ పరిమాణం 650 టన్నుల వరకు చేరే అవకాశముందని తెలిపారు. ఈ వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించేందుకు వరంగల్‌లో ప్లాంట్ ఏర్పాటు అత్యంత అవసరమని పేర్కొన్నారు. వరంగల్ లోక్‌సభ నియోజక వర్గంలో ప్లాంట్ ఏర్పాటు కోసం అవస´రమైన స్థలాన్ని కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని, ముందుగా సాధ్యత (ఫీజిబిలిటీ) అధ్యయనం నిర్వహించి అనంతరం ప్లాంట్ మంజూరు చేయాలని ఆయిల్ ఇండియా లిమిటెడ్‌ను వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. ఆయిల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న 25 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లలో ఒక యూనిట్‌ను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కూడా ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు లేఖ రాసిన ఆమె, ఇప్పటికే అస్సాం, ఒడిశా రాష్ట్రాలలో ఇలాంటి యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారని గుర్తు చేశారు. అదే తరహాలో వరంగల్ నగరంలోని మున్సిపల్ వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తి చేసేలా ప్లాంట్‌ను ఆయిల్ ఇండియా ఏర్పాటు చేయాలని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. వరంగల్ పరిసర ప్రాంతాల్లో కూరగాయల మార్కెట్లు, హోటళ్లు, హాస్టళ్లు, స్లాటర్ హౌసులు, గృహాల నుంచి వచ్చే వేరు చేసిన సేంద్రీయ వ్యర్థాలు ప్లాంట్‌కు అవసరమైన ముడి పదార్థంగా సమృద్ధిగా లభ్యమవుతాయని తెలిపారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. వరంగల్ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్లాంట్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు.



# విజయవంతమైన పద్మశాలీ మేధావుల సదస్సు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం సాయంత్రం వరంగల్ చౌరస్తాలోని కే కన్వెన్షన్ హాల్లో పద్మశాలి మేధావుల సదస్సు సంఘ గౌరవ అధ్యక్షులు శ్రీ కుసుమ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పరికిపండ్ల నరహరి ఐఏఎస్ హాజరు కావడం జరిగింది. ఈ సదస్సులో వరంగల్ నగరానికి చెందిన వివిధ రంగాలకు చెందిన పద్మశాలి ప్రముఖులు మేధావులు పాల్గొని వరంగల్ నగర అభివృద్ధిపై పద్మశాలీల పాత్ర అనే అంశంపై కూలంకషంగా చర్చించుకోవడం జరిగింది ఈ సదస్సులు ఉద్దేశించి ముఖ్య అతిథి పరికిపండ్ల నరహరి ఐఏఎస్ మాట్లాడుతూ మన పద్మశాలీలు వారి వారి రంగాల్లో ఒకరినొకరు సహకరించు కుంటూ సమిష్టిగా ఐకమత్యంతో మన ఆర్థిక స్థితులను మెరుగుపరుచుకుంటూ పద్మశాలి సమాజానికి తోడ్పాటున అందిస్తూ వారి వారి రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అలాగే భావితరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు మన పద్మశాలి నాయకులు రాజకీయ రంగంలో ఎదిగి ఉన్నత పదవులను అధిరోహించి పాలకులుగా ఎదిగి శాసన నిర్మాతలుగా మారినప్పుడు మాత్రమే సమాజానికి ఇతోదికంగా సేవలందించ గలుగుతారని, కాబట్టి మనందరం రాబోయే రోజుల్లో పద్మశాలీలందరూ కలసి కట్టుగా చట్టసభల్లోకి మన నాయకులను పంపించడం ద్వారా మన సమాజానికి మేలు కలుగుతుంది కాబట్టి రాబోయే రోజుల్లో మన పద్మశాలి కుల నాయకులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకునే బాధ్యత మన అందరి పైన ఉన్నదని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ సామాజికవేత్త కూరపాటి వెంకటనారాయణ ,డి ఎస్ మూర్తి,డి.మహేశ్వర, , బైరి మురళీకృష్ణ డాక్టర్ వన్నాల వెంకట రమణ ,బెరి శ్యాంసుందర్, బేతిఅశోక్ బాబు, తాళ్ళ సమ్మన్న, కూచన క్రాంతి కుమార్,చిప్ప వెంకటేశ్వర్లు, ఆడపు వెంకటేష్, బాలినేస్మరత్, కొంతం సంగీత్ మెరుగు.అశోక్, మాచర్ల దీన్ దయాల్, కనుకుంట్ల రంజిత్, సామల నిరంజన్ వివిధ రంగాలకు చెందిన డాక్టర్లు లాయర్లు, వ్యాపారవేత్తలు ప్రముఖులు పాల్గొనడం జరిగింది.




# వరద బాధితులకు ప్రభుత్వ సహాయం కొరకు మంత్రి కొండా సురేఖకి

- వినతి పత్రం అందజేసిన 35వ డివిజన్ కంటెస్టెడ్

- కార్పొరేటర్ క్యాండిడేట్ మెరుగు అశోక్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం 34,35 డివిజన్స్ లో ఇటీవల కురిసిన మోంత తుఫాన్, భారీ వర్షాలకు ముంపుకు గుర్రై,నష్ట బోయిన కుటుంబలకు వరద సాయం చేసి ఆదుకోవాలని 35 డివిజన్ ఇండిపెండెంట్ కాంటస్టెడ్ కార్పొరేటర్ కాండిడేట్ మేరుగు అశోక్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే స్పందించి కొండ సురేఖ కలెక్టర్ కి లెటర్ ఎండార్స్ చేసి పంపించారు. ఇప్పటికి కేవలం 100 కుటుంబలకు సహాయం వచ్చింది అని తెలుపగ. మళ్ళీ రి సర్వే చేపించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 35 డివిజన్ పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి, కస్తూరి రాహుల్, గడ్డం సాయి విక్షిత్, రోషన్, వాసు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (హెచ్ 143) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు

- వరంగల్ కలెక్టరేట్ ఎదుట

నిరసన కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా శాఖ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేందర్ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయం ముందు నూతన అక్రిడేషన్ల కు సంబంధించిన జీవో 252 సవరించాలని కోరుతూ సుమారు 150 మంది జర్నలిస్టులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి ఆర్ లెనిన్, రాష్ట్ర డెస్క్ జర్నలిస్ట్ ఫోరం కన్వీనర్ శంకేసి శంకర్రావు , రాష్ట్ర కార్యదర్శులు చిలుముల సుధాకర్, తడక రాజనారాయణ, రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, వర్దెల్లి లింగయ్య గౌడ్,%ఎజఅ% రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఎస్ రావు,ఉమ్మడి జిల్లా నాయకులు కక్కెర్ల అనిల్, పొగాకుల అశోక్, దొంతి నవీన్ , హనుమకొండ జిల్లా అధ్యక్షులు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి హర్షం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ లెనిన్, శంకేష్ శంకర్ రావు, కోరుకోప్పుల నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నూతన అక్రిడిటేషన్ల జారీ కోసం జీవో నం.252ను తీసుకురావడం అభినందనీయమన్నారు అయితే, ఈ జీవోలోని కొన్ని నిబంధనల వల్ల ఇప్పటివరకు అక్రిడిటేషన్లు కలిగిన దాదాపు 10 వేల మంది రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు తమ అక్రిడిటేషన్లను కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారుగతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం బిగ్ పేపర్లకు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు, 4 మంది కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేశారని తెలిపారు. అయితే ప్రస్తుతం జీవో నం.252 ద్వారా ఈ సంఖ్యను 12 కరస్పాండెంట్లు, 12 డెస్క్ జర్నలిస్టులు, 3 కెమెరామెన్లకు తగ్గించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఈ తరహా కోత విధించారని ఆవేదన వ్యక్తం చేశారు .ఇదే విధంగా మీడియం పత్రికలు, శాటిలైట్ ఛానళ్లకు కూడా గణనీయమైన కోత విధించబడిందన్నారుగతంలో కేబుల్ ఛానళ్లకు ఐ పి ఆర్ ద్వారా రాష్ట్ర స్థాయిలో 12 అక్రిడిటేషన్లు మంజూరు చేశారని. ప్రస్తుతం వాటిని పూర్తిగా సున్నాకు పరిమితం చేయడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం అన్నారు. అలాగే, ప్రసారాలు జరుగుతున్న ప్రతి జిల్లాలో గతంలో 4 అక్రిడిటేషన్లు ఇచ్చేవారని తెలిపారు. ఇప్పుడు ఒకే జిల్లాలో కేవలం 2 అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని పేర్కొనడం అనేక మంది జర్నలిస్టుల పై ప్రభావం చూపుతోందన్నారు ఇంతకుముందు నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేయబడేవని,. కానీ నూతన జీవోలో వాటిని పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. అదేవిధంగా, ఒక లక్ష జనాభా ఉన్న మండలానికి ఒక అక్రిడిటేషన్, అంత కంటే ఎక్కువ జనాభా ఉంటే రెండవ అక్రిడిటేషన్ ఇచ్చే విధానం గతంలో అమలులో ఉండేదని. ప్రస్తుతం జనాభా ఎంత ఉన్నా ఒక్క అక్రిడిటేషన్ మాత్రమే ఇచ్చేలా నిబంధన తీసుకురావడం దురదృష్టకరమన్నారు ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ 'మీడియా కార్డు' పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు, అసంతృప్తికి దారితీస్తోందని. ఇది ప్రభుత్వ ప్రతిష్ఠకు కూడా భంగం కలిగించే అవకాశం ఉందని మా అభిప్రాయమని తెలిపారి. పదిహేను వేల కంటే తక్కువ సర్కులేషన్ ఉన్న చిన్న పత్రికలకు కూడా అన్యాయం జరిగిందని, గతంలో నియోజకవర్గ స్థాయిలో ఇచ్చే కార్డు కాస్త ఇప్పుడు కట్ అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా డెస్క్ జర్నలిస్టులు, ఫీల్డ్ జర్నలిస్టులు అన్న తేడా లేకుండా అందరినీ మీడియా అక్రిడిటెడ్ జర్నలిస్టులుగా గుర్తించే విధంగా, జర్నలిస్టుల ఉపాధి, గౌరవం, హక్కులను పరిరక్షించేలా జీవో నం.252ను సవరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకే శ్రీనివాస్ కోశాధికారి రాపల్లి ఉపేందర్, తౌటి కామేష్, బండి రాజు, సోమ నరసయ్య, ఉమేందర్ గౌడ్, ఎండి ముజాహిద్ , అల్లం రాజేష్ వర్మ , కమటం వేణుగోపాల్, శ్రీనివాస్, సతీష్, మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నీలం శివ,విజయ్,యుగేందర్,అనిల్, చందు, సంతోష్ హరినాథ్, రాజేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మిలిటెంట్ పోరాటాలకు పిలుపు

- శ్రామిక విభజనను వ్యతిరేకిద్దాం
- సీఐటీయూకు అనేక సవాళ్లు
- ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సాధారణ సమ్మె- సీఐటీయూ ఖమ్మం జిల్లా కార్యాలయ - భవన ప్రారంభోత్సవంలో ఏకే పద్మనాభన్. సాయిబాబు, వెంకట్
- ఖమ్మంలో కార్మికుల భారీ ర్యాలీ

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

డిసెంబర్ 27:

మిలిటెంట్ పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని సీఐటీయూ జ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ ఏకే పద్మనాభన్ పిలుపునిచ్చారు. 2026 ఏడే ది శ్రామిక లోకానికి కీలక సంవత్సరం అవుతుందన్నారు. మోడీ ప్రభుత్వ శ్రామి క వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సాధారణ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో నూతనంగా నిర్మించిన సీఐటీయూ జిల్లా కార్యాలయం (బీటీ రణదివే) భవనాన్ని పద్మనాభన్ శనివారం ప్రే ం రంభించారు. అంతకుముందు ఖమ్మం పెవిలియన్‌గ్రౌండ్ నుంచి గట్టయ్యసెంట ర్ లోని భవనం వరకు నిర్వహించిన ర్యాలీలో సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కా రాములు, ఎ ంలదుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య తదితరులతో కలిసి పాల్గొన్నారు. యూనియన్ జెండాను సీనియర్ నాయకులు పి.రాజారావు ఆవిష్కరించిన అనంతరం భవనాన్ని పద్మనాభన్ ప్రారం



భించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీటీ రణదివే పేరుతో ఉన్న స్మారక భవనాన్ని ప్రారంభించే అవకాశం రావటాన్ని గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. అందుకు ఖమ్మం జిల్లా సీఐటీయూ కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రకటించారు. సీటు అన్ని ట్రేడ్ యూనియన్ల వ ంటిది కాదన్నారు. వర్గపోరాటాలు నిర్వహించటంలో దీని పాత్ర భిన్నమైనదని, స వాళ్లతో కూడుకున్నడి అన్నారు. ఇది ఎప్పుడూ వర్ణసంకరణ విధానాలకు పాల్పడలేదని తెలిపారు. అనేక సవాళ్లను 1974 ఎమర్జెన్సీ సమయంలో, పీవీ నర్సింహారావు ప్రవేశపెట్టిన సంస్కరణల సమయం. నయా ఉదారవాద ఆర్థిక విధానాల సమయంలో సీఐటీయూ అనేక సవాళ్లు ఎదుర్కొందన్నారు. అయినా ఇటు కార్మికుల కోసం. అటు కర్షకుల కోసం సంయుక్త కార్మిక మంచ్ అనే పేరుతో పోరాటాలు నిర్వహిస్తూ వస్తోందన్నారు. 31 డిసెంబర్న విశాఖపట్నంలో జరిగే సీఐటీ యూ ఆలిండియా మహాసభలో ఫిబ్రవరి 12న దేశం యావత్తు సాధారణ సమ్మె లో పాల్గొనాలని పిలుపునిస్తామని ప్రకటించారు. మోడీకి వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె పిలుపు సంబంధించి చాలా ఎక్కువ సంఖ్యలో మిలిటెంట్గా పాల్గొనాలని తన ఆకాంక్ష అన్నారు. బీటీ రణదివే భవనం కేంద్రంగా ఈ పిలుపునకు, ఆ తం ద్వైత జరిగే పోరాటాలకు పెద్ద ఎత్తున



స్పందించాలని కోరారు. శ్రామికులను విభజించే విధానాన్ని కేం దం కొనసాగిస్తుందన్నారు. మతపరమైన విధానాలను తీసుకొచ్చి విభజనకు పా ల్పడుతున్నారన్నారు. అచ్చేదిన్ అని చెప్పారు మంచి రోజులు ఎక్కడొస్తున్నాయ ని ప్రశ్నించారు. ఐక్య పోరాటాలే శరణ్యమన్నారు. సంయుక్త కిసాన్ మంచ్ పేరు తో అన్ని కార్మిక సంఘాలు కలిసి పోరాటం చేస్తున్నాయన్నారు. 2026 శ్రామిక వర్ణానికి ముఖ్యమైన సంవత్సరంగా ఉండబోతుందన్నారు. కార్పొరేట్లకు బీజేపీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సీఐటీయూ జాతీయ కోశాధికరి ఎం.సాయిబాబు విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట వేధికైన ఖమ్మ 0 జిల్లా సీఐటీయూ భవనానికి బీటీ రణదివే పేరుపెట్టడం గొప్ప గౌరవంగా భా విస్తున్నానని అన్నారు. సీఐటీయూ అంటే ఐకృత పోరాటం అని తెలిపారు. నయ – ఉదారవాద విధానాలను తిప్పికొట్టాలన్నారు. దేశప్రజల ఐక్యతకు చిచ్చుపెట్టడ మే బీజేపీ లక్ష్య మన్నారు. కార్మిక, శ్రామిక ప్రజానీకానికి సీఐటీయూ నూతన భవ నం ఉద్యమ వేదిక కావాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేస్తే పట్టణాలపై ఒత్తిడి పెరిగి కూలీ రేట్లను తగ్గించొచ ్చనే పెట్టుబడిదారి ఆలోచనను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. కార్మికలోకంతో పాటు ప్రజల ఇబ్బందులు పెరుగుతాయనా ్నరు. ఉపాధిహామీ మొత్తం శ్రామికులదని వివరించారు. చంద్రబాబు శిష్యుడు రేవంత్రెడ్డి లక్షల ఎకరాల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని, దీని వల్ల ఉపాధి పోతుందని అన్నారు.

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, బి.మధు, రాష్ట్ర నాయకరాలు జ్యోతి, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు, రాష్ట్ర ఉపా ం ధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, ఎస్ డబ్ల్యూఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వజ్రా ల శ్రీనివాసరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావ . శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య, సీఐటీయూ జిల్లా ఆఫీస్వేరర పెరుమాళ్లపల్లి మోహన్రావు, వై.విక్రమ్. ముదాం శ్రీనివాసరావు, చలమల వి ఠల్రావు, జిల్లా ఉపేందర్, బి. కోటేశ్వరి, బండారు యాకయ్య, ముత్తేమాల ప్రసా ద్. ఎం.తిరుమలాచార్యులు, మల్లూరు చంద్రశేఖర్, జలారపు మంగమ్మ తదితరు లు పాల్గొన్నారు.

# వరంగల్ కమిషనరేట్ పరిధిలో నియంత్రణలో నేరాలు

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో నియంత్రణలో నేరాలు వున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. శనివారం భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో వరంగల్ సిపి వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక %-% 2025 సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శాంత భద్రతలకు సంబంధించి నివేదికలోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 0.53 శాతం స్వల్పంగా నేరాల పెరిగిందని గత ఏడాది 14,412 కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 2025లో 14,456 కేసులు నమోదు కావడం జరిగిందని. నమోదు అయిన నేరాల్లో హత్య చేసిన దోపిడి కేసులు 4,దారి దోపిడీ 3, దోపిడిలు 16 కేసులు, దొంగతనాలు 355 కేసులు నమోదు కాబాడ్డాయి. హత్యలు 36, మానభంగాలకు సంబంధించి గత ఏడాది 145 కేసులు నమోదు కాగా ప్రస్తుతం సంవత్సరంలో 132 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు, డొమెస్టిక్ నేరాలు, తగ్గు ముఖం పట్టగా, పోక్సో కేసులు గత ఏడాది 364 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 405 కేసులు నమోదు కాబడ్డాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

మహిళలపై నేరాలు తగ్గు ముఖం: గత ఏడాదితో పోలిస్తే 1504 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం కేవలం 1453 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగింది. దీనితో మొత్తం మీద 3.6శాతం మహిళలపై నేరాలు తగ్గు ముఖం పట్టాయని.రూ. 8కోట్ల 62లక్షల విలువైన మత్తు పదార్థాలు పట్టివేత వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈఏడాదిలో 195 కేసుల్లో మొత్తం 482మందిని అరెస్టు చేయడంతో పాటు వీరిని నుండి 8.62 కోట్ల విలువగల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోగా ఇందులో 1700 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, చోరీలకు సంబంధించి ఏడాదిలో మొత్తంలో దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 14 గ్యాంగ్‌లకు సంబంధించి, 33కేసులకు సంబంధించి 52 మంది నిందితులను అరెస్టు కాబడ్డారని, ముఖ్యంగా సిసిఎస్ విభాగం 84 చోరీ కేసుల్లో మొత్తం 79 లక్షల రూపాయల విలువ చోరీ సోత్తును పోలీసులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ కేసులకు సంబంధించి ఈ ఏడాది 1424 కేసుల్లో 430 మంది మృతి చెందగా, 1446 మంది తీవ్రంగా గాయపడ్డారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 34,282 కేసులు నమోదు కాగా ఇందులో 887 మంది జైలు శిక్ష విధించడం జరిగింది. సైబర్ సైబర్ క్రైమ్ సంబంధించి 630 కేసులు నమోదు చేయబడ్డాయని సిపి తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6040 కేసులు పరిష్కారం కాగా ఇందులో 2573 మందికి శిక్షలు ఖరారు కాబడ్డాయి. ఇందులో ప్రధానంగా 16 మందికి జీవితఖైదు శిక్ష పడగా, మరో ముగ్గురికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించబడిరది. గతే ఏడాది కంటే మూడు శాతం అధికంగా నేరస్తులకు శిక్షలు విధింబడ్డాయని. ప్రధానం నేరాల నియంత్రణలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల పనితీరు అభినందనీయమని ఈ విభాగం వివిధ నేరాలకు సంబంధించి మొత్తం 418 కేసుల్లో 978 మంది అరెస్టు చేయడంతో పోటు సూమారు 14. 80కోట్ల రూపాయల స్వామగ్రి స్వాధీ నం చేసుకున్నాట్లుగా పోలీస్ కమి షనర్ వెల్లడిరచారు.రాబోవు నూతన సంవత్సరంలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారం నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతి భద్రతల పరిరక్షణే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని సిపి తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రాజమహేంద్రనాయక్,కవిత,ఏ.ఎస్పీ చేతన్, అదనపు డిసిపి రవి, ప్రభాకర్, శ్రీనివాస్‌తో పాటు, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు పాల్గోన్నారు.

# సామాన్యుల భూముల పై కబ్జాకోరుల కన్ను





- గొర్రెగుంట, ఏనుమాముల శివారు సర్వేనెంబర్ 156/బి/1, 195/హెచ్ 5,30 గుంటల భూమి కాజేసేందుకు స్కెచ్.- రాజకీయ అండ దండలతో రెచ్చిపోతున్నారని బాధితుల ఆవేదన.
- న్యాయం చేయాలని వేడుకోలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

లక్షల రూపాయలు పెట్టుకొని నిర్మించుకున్న ఇల్లులను కొనుక్కున్న భూములను రాత్రికి రాత్రి కూలగొట్టడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గొర్రెకుంట ఏనుమాముల శివారు లోని సర్వేనెంబర్ 156/బి/1, 195/హెచ్ లో 5,30 గుంటల భూమి కాజేసేందుకు పక్కా స్కెచ్ తో రాజకీయ అండ దండలతో సుల్తానా రమేష్, తిరుపతి రెడ్డి, నల్ల మహాత్మ అనే ముగ్గురు గురువారం రాత్రి జెసిబి ల ను తీసుకువచ్చి ఆ భూమిలో ఉన్న గృహాలను కాంపౌండ్ వాల్ లను దౌర్జన్యంగా కూలగొట్టి తెల్లవారే సారికి రెడ్ టు మిక్స్ తో సలాకులతో నిర్మాణాలు చేపట్టి ఆక్రమించే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న 84 మంది ప్లాట్ల యజమానులు లబోదిబోమంటూ అక్కడికి వెళ్లి కబ్జా కోరులను అడ్డుకొని పోలీసులను ఆశ్రయించారు. భూమితో సంబంధంలేని సర్వే నెంబర్ తీసుకొచ్చి 15 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసుకునీ గ్రామపంచాయతీ ద్వారా అన్ని పర్మిషన్లు తీసుకొని కరెంటు, ఇంటి నెంబర్ తో ఉంటున్న ఇల్లులను దౌర్జన్యంగా కూలగొట్టారని, కాంపౌండ్ వాళ్లను జెసిబి లతో గుండాలను తీసుకొచ్చి కూలగొట్టారని బాధితులు ఆరోపించారు. న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించగా ఏనుమాముల, గీసుకొండ పోలీసులు తమ పరిధి కాదని అంటున్నారని తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో తమకు ఆత్మహత్యల శరణ్యం అవుతాయని సిపి ముందు తమ బాధను వెళ్ళబోసుకుంటామని బాధితులు పల్లం రాజు, నరిశెట్టి శ్రీనివాస్ బండి చందర్, యాకయ్య, రామ, లక్ష్మణమూర్తి, జి సుజాత, విజయ శ్రీ, దొంగరి రమేష్ రమాదేవి, అజ్మీర రఘు, రవీందర్, మామిడి శ్యాంసుందర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# 12వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో 10 కిలోమీటర్ల పరుగు పందెంలో గెరిగంటి లక్ష్మినారాయణ ఉత్తమ ప్రతిభ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

12వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో కామారెడ్డి జిల్లా తరపున 10 కిలోమీటర్ల పరుగు పందెంలో 45ం వయసు కేటగిరిలో గెరిగంటి లక్ష్మినారాయణ ఉత్తమ ప్రతిభ కనబరిచి 10 కిలోమీటర్ల దూరాన్ని 45 నిమిషాల 36 సెకన్లలో పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి లో గోల్డ్ మెడల్ సాధించి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ చేతులమీదుగా గోల్డ్ మెడల్, విన్నర్ సర్టిఫికేట్ పొందారు. అలాగే దండబోయిన నరేందర్ పది కిలోమీటర్ల పరుగు పందెంలో 45ం వయసు కేటగిరిలో 3వ స్థానంలో నిలిచారు మరియు మహమ్మద్ జూనోద్దీన్ పది కిలోమీటర్ల పరుగు పందెంలో 35ం వయసు కేటగిరిలో 2వ స్థానంలో నిలిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ నాయకులు మరియు కామారెడ్డి జిల్లా అథ్లెటిక్ ప్రదాన కార్యదర్శి నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి
- చల్మెడ లక్ష్మీనరసింహారావు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సంధనాల శ్రీనివాస్ తండ్రి సంధనాల రాజయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను లిబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి సీనియర్ నాయకులు రంగు రాములు గౌడ్, మచ్చ లక్ష్మణ్, నవీన్ రావు, శ్రీనివాస్, పదిరే వెంకటేష్, ఇనుకొండ గణేష్, మెతుకు రాజు, వేణు, శ్రీకాంత్, వెంకటేష్, జహంగీర్, రాజేష్ తదితరులు ఉన్నారు.





# నూతన సంవత్సరం సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పంపిణి

- 39వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ ఆబిద్ ఆధ్వర్యంలో, జిల్లా డీసీసీ ఏలే మల్లికార్జున్ ముగ్గుల పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీసులో 39వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ ఆబిద్, ఆధ్వర్యంలో, జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ చేతుల మీదుగా ముగ్గుల పంపిణీ చేయడం జరిగింది, మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలు బాగా పండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో, టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ,తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, పంపరి శ్రీనివాస్, నిమ్మ విజయకుమార్ రెడ్డి, ఊరుదొండా రవి,జూలూరి సుధాకర్,సలీం, తాటి ప్రసాద్,గడ్డమీది మహేష్,రంగా రమేష్ గౌడ్,చిన్న పోచయ్య,సర్గు నవీన్,ఆబిద్, కిరణ్, బల్ల శ్రీనివాస్, వేణు, పండు శ్రీకాంత్, శివ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న నల్లగొండ గద్దర్

- శివరాత్రికి రాజన్నపై కొత్త భక్తి గీతం విడుదల చేస్తానని ప్రకటన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని ప్రముఖ గాయకుడు కాసాల నర్సిరెడ్డి అలియాస్ నల్లగొండ గద్దర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని గద్దర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా నల్లగొండ గద్దర్ మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామిపై తాను పాడిన భక్తి కీర్తనలను గుర్తు చేసుకున్నారు. అలాగే రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజన్నపై కొత్త భక్తి గీతాన్ని విడుదల చేస్తానని ప్రకటించారు.






## బీజేపీ పార్టీ రూరల్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు సన్మానం

- బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేశ్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేశ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేసి ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికలతో పోలిస్తే రూరల్ లో బిజెపి మరింత బలోపేతం అయిందని ప్రతి గ్రామం నుండి శక్తి వంచన లేకుండా పనిచేసి సర్పంచ్ వార్డ్ మెంబర్లను గెలిపించు కోవడానికి కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాబోయే రోజులో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లలో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించే విధంగా పనిచేయాలని నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు బొల్లారం సర్పంచ్ సందేసారీ సౌజన్య మల్లికార్జున్ అర్చనపేట ఉపసర్పంచ్ దానె తిరుపతి నమిలిగుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు మండల ఇన్చార్జ్ బండ మల్లేశం గోపి బాలరాజు మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ శక్తి కేంద్రం ఇన్చార్జులు నందగిరి



రాహుల్ గౌడ్ మందా రాజేందర్ గోపు ప్రవీణ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతకుంట గౌతమ్ బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26 వ డివిజన్ అభివృద్ధికి రూ.4 కోట్లు కేటాయించండి

- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ కార్పొరేటర్ సతీష్ కుమార్
- స్లమ్ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు అవసరం
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 27 :**

రామగుండం పట్టణ అభివృద్ధికి గాను గౌరవ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఇప్పటికే రూ.20 కోట్ల నిధులు కేటాయించినందుకు పట్టణ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, 20వ (కొత్తగా 26వ) డివిజన్ సమగ్ర అభివృద్ధికి రూ.4 కోట్ల నిధులు మంజూరు చేయాలని తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20వ (కొత్త 26వ) డివిజన్‌లో అధికంగా స్లమ్ ప్రాంతాలు ఉన్నందున మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా నూర్‌నగర్ వాడలు, శివాజీ నగర్ వెల్డింగ్ షాప్ గల్లీ, రహమత్ నగర్, తబితా ఆశ్రమం పరిసర ప్రాంత రోడ్లు, భరత్ నగర్‌లోని పలు వీధులు, ఎస్టీ కాలనీతో పాటు అక్బర్ నగర్‌లోని అనేక వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. అలాగే రైల్వే స్టేషన్ ప్రధాన కాలువను అక్బర్ నగర్ వరకు, మరోవైపు ఎంపీడీఓ కార్యాలయం వరకు పూర్తిస్థాయిలో నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. 80 శాతం పూర్తైన షాపింగ్ కాంప్లెక్స్, వాటర్ సంప్ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి



తేవాలని కోరారు. డివిజన్ మొత్తం 84 కరెంట్ పోల్స్ అవసరం ఉండగా ఇప్పటివరకు కేవలం 25 పోల్స్ మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని, వాటికి వైర్లు బిగించినప్పటికీ విద్యుత్ సరఫరా అందించలేదని తెలిపారు. వెంటనే కరెంట్ సప్లై కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే రైల్వే ఓవర్ బ్రిడ్జిపై, రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డులోని డివైడర్లపై డెకరేషన్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. డివిజన్‌లో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మరో పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మించాలని కూడా వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ వినతికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సానుకూలంగా స్పందిస్తూ, "రామగుండం అభివృద్ధే నా ధ్యేయం. అవసరమైన నిధులు తప్పక కేటాయించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేయిస్తాను" అని హామీ ఇచ్చారని మాజీ కార్పొరేటర్ సతీష్ కుమార్ తెలిపారు.

## ఉప సర్పంచ్ ఎర్రోజ్ సత్యనారాయణకు శాలువాలతో ఘన సత్కారం

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 27 :**

సోమనపల్లి గ్రామంలో ఉప సర్పంచ్‌గా ఎన్నికైన పీఎంపీ ఎర్రోజు సత్యనారాయణలను డాక్టర్ గోపి కాంత్ కిడ్నీ అండ్ ఆండ్రాలజీ సెంటర్,అనిల్ డయాగ్నొస్టిక్స్ సెంటర్‌కు చెందిన డాక్టర్ బట్టల అనిల్ కుమార్ (ఎండి %-% రేడియాలజిస్ట్) నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ గోపికాంత్ కుందారపు (ఎంసిహెచ్ %-% యూరాలజిస్ట్), అనిల్ డయాగ్నొస్టిక్స్ సెంటర్‌కు చెందిన డాక్టర్ బట్టల అనిల్ కుమార్ (ఎండి %-% రేడియాలజిస్ట్) ఉపసర్పంచ్ ని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఎం పి సత్యనారాయణగత 26 సంవత్సరాలుగా అంతర్గా%శీ% మండలం,సోమనపల్లి గ్రామం తో పాటు చుట్టూ ఉన్న ఊర్లు, మండలం మొత్తం సుపరిచితులని, ఆపత్కాల సమయంలో ఎంతోమంది కి అత్యవసర ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాపాయం నుండి కాపాడారని,ఆయన ఎంతో సౌమ్యుడనీ, మృదు స్వభావి అని, ప్రజా ఆరోగ్య సంక్షేమ లో ముందుండే వీరు గ్రామ స్వచ్ఛత కోసం చర్యలు తీసుకోవాలని,ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించడంలో కూడా ముందుండాలని అన్నారు. గ్రామ అభివృద్ధి దిశగా ఉప సర్పంచ్,సత్యనారాయణ లు కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ,ఈ సందర్భంగా వారు సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ గ్రామాభివృద్ధిలో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను కలిసిన సబ్దాల్‌పూర్ సర్పంచ్ స్వప్న సాయిలు

**ఎల్లారెడ్డినీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్లారెడ్డి మండలంలోని సబ్దాల్‌పూర్ గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన స్వప్న సాయిలు శనివారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు కె. మదన్ మోహన్ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్‌గా గెలిచిన తర్వాత మొదటిసారి ఎమ్మెల్యేను కలిసిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు స్వప్న సాయిలుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధిలో చురుగ్గా పాల్గొని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సబ్దాల్‌పూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని, గ్రామ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

- నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గం భీమరం మండలం ఈదుల లింగంపేట గ్రామానికి చెందిన బత్తుల వెంకమ్మ, యాటకర్ల రాజం, గోపు చిన్న భూమయ్య, బొబ్బల హనుమంతు వీరు మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీవేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాడ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సర్పంచ్ లు గజోజి చారి, అజిత్ రావు నల్ల గంగారెడ్డిసీనియర్ నాయకులు నెల్లూట్ల ప్రభాకర్, ఆది రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లోక జలపతి రెడ్డి. లింగంపేట బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.



## కొండూరికి ఆత్మీయ వీడ్కోలు పలికిన చల్మెడ

- వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కరీంనగర్ ఉమ్మడి జిల్లా లో శనివారం రోజున జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కరీంనగర్ డిసిసిబి చైర్మన్ గా అంకిత భావంతో సేవలందించి, సహకార బ్యాంకుల అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన కొండూరు రవీందర్ రావు కి కృతజ్ఞత భావంతో కరీంనగర్ పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి లిబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు లి హాజరై వారికి శాలువాతో సన్మానించి సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు.




## కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మంత్రి పొన్నం ప్రభాకర్ డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ బలమురి వెంకట్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు డీసీసీ కార్యాలయం ఇందిరా భవన్ లో సన్మాన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ఎమ్మెల్సీ బలమురి వెంకట్,కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రజా ప్రతినిధులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్ని నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేయసారు చందుర్తి మండలం నూతన సర్పంచ్ లకు సన్మానం కరీంనగర్ పార్లమెంటు పరిధిలో నూతన సర్పంచులకు మంత్రి పొన్నం ప్రభాకర్ డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ బలమురి వెంకట్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్పంచ్ లకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు చందుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు చందుర్తి సర్పంచ్ పులి సత్యం మర్రిగడ్డ సర్పంచ్ దూది మనిషా శ్రీనివాస్



ఆశిరెడ్డిపల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశం కట్టలింగంపేట సర్పంచ్ అవేరు రమేశ్ బండపల్లి కట్కం మల్లేశం కిష్టంపేట సర్పంచ్ మోకేనపల్లి దేవరాజు సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు

## తిమ్మారెడ్డి తాండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా:

- అభివృద్ధి పనుల్లో రాజీ పడే ప్రసంగమే లేదు
- ప్రజా సంక్షేమమే నా ధ్యేయం: - సర్పంచ్ రాములు నాయక్

**ఎల్లారెడ్డి, నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి తాండను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, మండలంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాములు నాయక్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన తాండలో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాములు నాయక్ మాట్లాడుతూ2ట వేస్తామన్నారు. సి.సి. రోడ్ల నిర్మాణం, మురుగు కాలువల శుభ్రత, తాగునీటి సమస్య పరిష్కారం మరియు వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని వెల్లడించారు.ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా చూస్తానని ఆయన పేర్కొన్నారు. ఎల్లారెడ్డి శాసనసభ్యుల సహకారంతో ప్రత్యేక నిధులు మంజూరు చేయించి తాండ రూపురేఖలు మారుస్తానని చెప్పారు. తాండ అభివృద్ధిలో ప్రజలు, యువత భాగస్వాములు కావాలని, అందరి సహకారంతో తిమ్మారెడ్డి తాండను ఆదర్శవంతంగా మారుస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాండ ప్రముఖులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో వేములవాడలో భక్తులకు విస్తృత ఏర్పాట్లు

**- సమ్మక్క సారక్క జాతర సందర్భంగా 28 ఆదివారం 4వ జనవరి 26 ఆదివారం 11 జనవరి18 న ఆదివారం 24 గంటలు -భీమన్న ఆలయం తెరచి ఉంటుంది 29 డిసెంబర్ సోమవారం రోజున 24 గంటలు బద్ది పోచమ్మ ఆలయం తెరచి ఉంటుంది -రాజన్న ఆలయ ఈఓ రమాదేవి ప్రకటన**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో వేములవాడకు వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. స్వామివారి నిత్య అన్నదాన సత్రం నందు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్, కోడె మొక్కుల క్యూలైన్లో , భక్తుల కోసం ఏర్పాటు చేసిన టికెట్ కౌంటర్లు, క్యూలైన్లు, పార్కింగ్ ప్లేస్‌లు, వీఐపీ రోడ్, పార్వతీపురం వసతి గృహాల రోడ్డు, పార్కింగ్ ప్రాంతాల్లో ఉన్న శివార్చన స్టేజీ తదితర ప్రాంతాల్లో పారిశుభ్రతను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ఏర్పాట్లను ఆలయ ఈఓ ఎల్. రమాదేవి సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, అవసరమైన సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు వేములవాడ: భీమేశ్వర స్వామి ఆలయం 24 గంటలు తెరిచి ఉంటుంది రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశముందని దృష్టిలో ఉంచుకుని, ఆదివారములు అనగా తేదీ లు 28 డిసెంబర్ 04 జనవరి 11జనవరి మరియు 18 జనవరి తేదీలలో ఆలయాన్ని 24 గంటలు తెరిచి ఉంచనున్నట్లు ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దర్శనాలు, పూజా కార్యక్రమాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





# అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న

**- దాతల సహకారంతో 1710 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1710 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ భీమేశ్వర రాజన్న ఆలయాలవద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా చోటి లక్ష్మణమూర్తి శర్మ శ్రీదేవి దంపతులు, చోటి సాంబశివ శర్మ వైష్ణవి కూతురు పుట్టినరోజు సందర్భంగా అమెరికా వాస్తవ్యులు నరహరి ప్రమోద్ నాగహరీష దంపతులు లిశాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవ రాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర , శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టిన రోజు, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, సగ్గ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.







# నవయువ కెరటం.. సర్పంచ్ వెంకగౌడ్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన

**-ఎచిన్న వయసులోనే సర్పంచ్‌గా తనదైన ముద్ర - అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం**

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

రాజకీయాల్లోకి యువత వస్తే మార్పు సాధ్యమని నిరూపిస్తున్నారు ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నవయువ కెరటం, సర్పంచ్ వెంక గౌడ్. అతి చిన్న వయసులోనే గ్రామ బాధ్యతలు చేపట్టిన ఆయన , తనదైన శైలిలో పాలన సాగిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. శనివారం ఆయన గ్రామంలో నిర్మిస్తున్న 'ఇందిరమ్మ ఇళ్ల' నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.

**నాణ్యతతో కూడిన నిర్మాణాలు:**

ఈ సందర్భంగా వెంకగౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేదకు సొంతింటి కల నెరవేరుతుందన్నారు. నిర్మాణాల్లో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు గృహప్రవేశం కల్పించాలని సూచించారు.

**ప్రజల మధ్యే నవయువ నాయకత్వం:**

చిన్న వయసులోనే సర్పంచ్‌గా ఎన్నికైనప్పటికీ, సీనియర్ నాయకులకు దీటుగా గ్రామాభివృద్ధిలో దూసుకుపోతున్నారు వెంక గౌడ్. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుండటంతో గ్రామస్తులు ఆయనపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.



**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటి కృష్ణయ్య పాల్గొని నిర్మాణాల నాణ్యతను పరిశీలించారు. ఆయనతో పాటు గ్రామ నాయకులు, లబ్ధిదారులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తీరును పర్యవేక్షించారు.

# శూన్యం నుండి శిఖరానికి.. సేవలో సాటిలేని మల్లయ్యపల్లి సర్పంచ్!

**- నిరుపేద కుటుంబం నుండి వ్యాపారవేత్తగా.. నేడు ప్రజా ప్రతినిధిగా అద్భుత ప్రస్థానం - యువత అండతో సర్పంచ్ బాధ్యతలు - ఆదర్శ గ్రామమే లక్ష్యం: ఏర్పుల లక్ష్మీ మైసయ్య - అధికారంలో లేనప్పుడే ఊరిలో ఉన్న స్కూల్ కి పెయింటింగ్ చేయించి మరియు - ఎన్నో కార్యక్రమాలు చేపట్టి దాతృత్వాన్ని చాటుకున్న దంపతులు.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

కృషి, పట్టుదల ఉంటే సామాన్యులు కూడా అసాధారణ విజయాలు సాధించవచ్చని మల్లయ్యపల్లి నూతన సర్పంచ్ ఏర్పుల లక్ష్మీ మైసయ్య నిరూపించారు. ఒకప్పుడు నిరుపేద కుటుంబం నుండి వచ్చిన ఆయన, అంచలంచెలుగా ఎదుగుతూ వ్యాపారవేత్తగా స్థిరపడటమే కాకుండా, తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజ సేవకు వెచ్చించి నేడు ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడిగా నిలిచారు.

**అంచలంచెలుగా ఎదిగిన ప్రయాణం:**

మల్లయ్యపల్లి గ్రామంలో ఒక పేద కుటుంబంలో జన్మించిన మైసయ్య, ఎన్నో కష్టాలను ఎదుర్కొని వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేశారు. ఆర్థికంగా నిలదొక్కుకున్నాక తన మూలాలను మర్చిపోకుండా గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆయన సేవా గుణాన్ని గుర్తించిన గ్రామ యువత మరియు ప్రజలు అండగా నిలవడంతో, నేడు ఆయన సర్పంచ్ బాధ్యతలు స్వీకరించారు.

**గ్రామాభివృద్ధే ఏకైక లక్ష్యం:**

సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మైసయ్య గారు గ్రామాభివృద్ధిపై తన ప్రణాళికలను వెల్లడించారు:

– బతుకమ్మ ఘాట్ నిర్మాణం: గ్రామ మహిళలు సౌకర్యవంతంగా బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి స్థానిక కుంట వద్ద మెట్లు మరియు ప్రత్యేక ఘాట్



నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

– అందరికీ ప్రభుత్వ పథకాలు: పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని స్పష్టం చేశారు.

– మౌలిక వసతులు: గ్రామంలో సి.సి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మరియు పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

ఆదర్శ దంపతులు:

ఏర్పుల లక్ష్మీ మైసయ్య దంపతులు తమ నిరాడంబరతతో గ్రామస్తులందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. "పేదరికాన్ని అనుభవించిన వాడిని కాబట్టి పేదల కష్టాలు నాకు తెలుసు. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించింది అధికారం కోసం కాదు, సేవ చేయడం కోసం" అని ఆయన ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఆయన కృషితో మల్లయ్యపల్లి త్వరలోనే ఆదర్శ గ్రామంగా మారుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపి రవి కుమార్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

వార్షిక తనిఖీలో భాగంగా శనివారం బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఏసిపి రవికుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా సీ.ఐ కే.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ శనివారం ఉదయం ఎసిపి రవి కుమార్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి సిబ్బంది వివరాలు, సదుపాయాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సూచనలు సలహాలు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ అనేది కీలక పాత్ర పోషిస్తుందని పోలీస్ శాఖ పై నమ్మకంతో వచ్చిన బాధితులను ఆత్మీయతతో పలకరించి సమస్యను పరిష్కరించే దిశగా భరోసా కల్పించాలని ఎసిపి చెప్పినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ సంబంధించిన కే.డి, డి.సి, సస్పెక్ట్ షీట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారని చెప్పారు. నూతన సంవత్సరం వేడుకల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది అందరూ కూడా అప్రమత్తంగా తమ విధులలో నిమగ్నమై ఉండాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.



# సీనియర్ కాంగ్రెస్ నాయకులు కైలాస్ శ్రీనివాసరావుని ఘనంగా సన్మానం చేసిన

**- కామారెడ్డి జిల్లా డిసిసి ప్రెసిడెంట్- ఏలే మల్లికార్జునరావు.**

**నీలగిరివార్త జిల్లాప్రతినిధి సుందర్**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నూతనంగా నియమకమైన ఎలే మల్లికార్జున్ కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాయానికి విచ్చేసిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గుప్తా ప్రభుత్వ సలహాదారుల సోదరులు మొహమ్మద్ నయీం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పంచాయతీరాజ్ అభియాన్ సుభాష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి గారు నియోజికవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ , జిల్లా యన్ స్ యఐ అధ్యక్షులు సందీప్ , మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రజగౌడ్, సాయి పటేల్, యన్ ఆర్ ఐ భాస్కర్ రెడ్డి మరియూ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కైలాస్ లక్ష్మణ్, రవీందర్ గౌడ్, జమీల్, అరేపల్లి సర్పంచ్ భూమయ్య, వాలిపిషెట్టి భాస్కర్ ,యునూస్, సత్యం, జమీల్, కైఫ్, తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా భూరం శంకర్ నామినేషన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా అడ్వొకేట్ భూరం శంకర్ శనివారం బార్ కౌన్సిల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. బార్ కౌన్సిల్ కార్యదర్శి వి. నాగ లక్ష్మీ కి తన నామినేషన్ పత్రాలను ఆయన అందజేశారు. బార్ కౌన్సిల్ ఎన్నికలు జనవరి 30వ తేదీన జరుగనున్నాయి. ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. భూరం శంకర్ గత ఎన్నికలలో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేసి విజయం సాధించారు. హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా, అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శిగా, అధ్యక్షులుగా న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేశారు.



# భావన ఋషి సమాజ సేవా సంగం నిర్మాణం కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను నిధులు కోరగా

**- మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా 5 లక్షల ప్రొసిడింగ్ కాపీనీ అందించడమైనది**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని భావన ఋషి సమాజ సేవా సంగం నిర్మాణం కోసం నిధులు కోరగా మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా ప్రొసిడింగ్ కాపీనీ అందించడమైనది సంఘ భవన నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇవ్వడమైనది ఇందుకు సహకరించిన గౌరవ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కులభాంధవులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాధాలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షులు పద్మశాలి సేవ సంస్థన్ నాయకులు పద్మశాలి సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప గుడి వ్యస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య స్వామి ఆధ్వర్యంలో మండల పూజ ఘనంగా నిర్వహణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప టెంపుల్ వ్యస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య స్వామి ఆధ్వర్యంలో మండల పూజ ఘనంగా నిర్వహించారు అయ్యప్ప స్వామి వారికి అభిషేకములు 108 అష్టోత్తర కలశ పూజలు స్వామి వారికి మహన్యాసక పూర్వ రుద్రాభిషేకాలు చేయడం జరిగినది. గోపూజతో పాటుగా, గణపతి హెూమం ,పూజ పూర్ణహుతి, అయ్యప్ప స్వామి వారికి ఒక లక్ష పుష్పర్షణ అలంకరణ పూజ కార్య క్రమాలు జరిగినావి. మధ్యాహ్నం అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష బోజన కార్య క్రమాలు జరిగాయి సాయంత్రం మండల పూజ సామూహిక పడీ పూజ కార్య క్రమాలు జరిగాయి. అయ్యప్ప స్వాములు ,భక్తులు శరణుఘోషతో దేవాలయం మార్మోగింది .అయ్యప్ప భక్తులు పడిపూజలో పాల్గొని భజనలు చేసినారు. ఆలయ ప్రధాన అర్చకులు దేవరాజు ,యశ్వంత్ గారు, ఆలయ గురుస్వామి బొంగోని అంజయ్య గురుస్వామి ఆర్గనెంజింగ్ కమిటీ కొండ కనుకయ్య , కొండ నర్సయ్య స్వామి ,లక్ష్మణ్ ,కృష్ణ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా మండల పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.







# ఎల్లారెడ్డి పెద్ద చెరువుపై 'స్టీల్ గ్రిల్స్' ఏర్పాటు.. వాకింగ్ చేసే వారికి సంపూర్ణ రక్షణ!

- ఎమ్మెల్యే చొరవతో రూ. 3 కోట్లతో సుందరీకరణ పనులు

కిలోమీటర్ మేర రక్షణ కవచం..

ప్రమాదాల నివారణకు పెద్దపీట

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

ఎల్లారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు పర్యాటక కేంద్రంగా సరికొత్త రూపును సంతరించుకుంటోంది. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రూ. 3 కోట్ల భారీ నిధులతో చేపట్టిన సుందరీకరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా వాకింగ్ చేసే వారి భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, ట్రాక్ పొడవునా పటిష్టమైన స్టీల్ గ్రిల్స్‌ను ఏర్పాటు చేసి రక్షణ కల్పించారు.

**భద్రత కోసం భారీ స్టీల్ గ్రిల్స్:**

చెరువు కట్టపై సుమారు కిలోమీటర్ పొడవునా నిర్మించిన వాకింగ్ ట్రాక్‌పై ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసే వారికి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ట్రాక్ పక్కనే చెరువు వైపు నాణ్యమైన స్టీల్ గ్రిల్స్‌తో రక్షణ కవచాన్ని నిర్మించారు. దీనివల్ల నడక సాగించే వారు, ముఖ్యంగా చిన్నారులు మరియు వృద్ధులు ప్రమాదవశాత్తు నీటిలో పడకుండా పూర్తి రక్షణ లభిస్తుంది.

**వార్తలోని ముఖ్యాంశాలు:**

- రక్షణ: కిలోమీటర్ పొడవునా భారీ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసి వాకింగ్ చేసే వారికి భద్రత కల్పించారు.
- సుందరీకరణ: రూ. 3 కోట్ల వ్యయంతో వాకింగ్ ట్రాక్, ఆధునిక విద్యుత్ దీపాలు మరియు ఇతర హంగులు.

-లక్ష్యం: ప్రమాదాల నివారణతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వ్యాయామ వాతావరణం అందించడం.

ఎమ్మెల్యే మదన్ మోహన్ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ పనులు పట్టణానికే వన్నె తెచ్చేలా ఉన్నాయి. ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేకంగా ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ప్రజలు మరియు వాకర్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# లింగంపేట్‌లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన
- పార్టీ శ్రేణులు తరలిరావాలని మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ పిలుపు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం (డిసెంబర్ 28) లింగంపేట్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు మార్గదర్శకత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులందరూ తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

**ముఖ్య కార్యక్రమ వివరాలు:**

ఆదివారం ఉదయం 9:00 గంటలకు లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ వేడుకలకు మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు, యువజన మరియు మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. తొలుత తమ తమ గ్రామాల్లో పార్టీ పతాకాలను ఆవిష్కరించి, అనంతరం మండల కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

**కేంద్ర ప్రభుత్వంపై నిరసన:**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మరియు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు.. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేయనున్నారు. ముఖ్యంగా గ్రామీణ పేదల పాలిట వరప్రదాయిని అయిన 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని' రద్దు చేసి, దాని పేరు మార్చి కొత్త బిల్లును పార్లమెంటులో ఆమోదించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని బుర్ర నారా గౌడ్ తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఈ సందర్భంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.



# లబ్ధిదారుల చెంతకే 'సహాయనిధి'.. సర్పంచ్ సాయిరాం ప్రత్యూష చొరవ.

- ఎమ్మెల్యే ఆదేశాలతో ఇంటి వద్దకే వెళ్లి చెక్కుల పంపిణీ

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి.**

లింగంపల్లి (ఖుర్దు) గ్రామంలో ఇద్దరికి రూ. 64 వేల ఆర్థిక సాయం ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరంలా మారిందని, దానిని లబ్ధిదారులకు చేరవేయడంలో తాము ఎప్పుడూ ముందుంటామని లింగంపల్లి (ఖుర్దు) గ్రామ సర్పంచ్ గొల్ల ప్రత్యూష సాయిరాం యాదవ్ అన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం, శనివారం ఆమె ప్రత్యేక చొరవ తీసుకుని లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు.

**ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ:**

కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, అనారోగ్యంతో ఉన్న లబ్ధిదారుల పరిస్థితిని అర్థం చేసుకున్న సర్పంచ్ గొల్ల ప్రత్యూష, గ్రామానికి చెందిన గాలేం అంజవ్వ (రూ. 26,500), గాలేం పోచవ్వ (రూ. 37,500)ల నివాసాలకు స్వయంగా వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారి సహకారంతో గ్రామంలోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

సర్పంచ్ గారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్, ఉప సర్పంచ్ సంతోష్, ఉపాధ్యక్షుడు సాయిలు పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు కొత్త పోచయ్య, గాలేం అంజయ్య, అనుమాలా సురేందర్, గాలేం నాని, రఘుపతి, రాములు, హరీష్, వంశీ, రజినీకాంత్, శ్రీను, రాహుల్, ఆనంద్ గౌడ్ మరియు గ్రామస్తులు పాల్గొని సర్పంచ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.



# డిసెంబర్ నెల 30 న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ అవగాహన శిబిరం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కిమ్స్ ఆసుపత్రి గచ్చిబౌలి హైదరాబాద్, లయన్స్ క్లబ్ వేములవాడ సంయుక్త ఆద్వర్యంలో నిర్వహణరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కిమ్స్ ఆసుపత్రి గచ్చిబౌలి హైదరాబాద్, లయన్స్ క్లబ్ వేములవాడ సంయుక్త ఆద్వర్యంలో ఈ నెల 30వ తేదీన మంగళవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ అవగాహన శిబిరం నిర్వహించనున్నామని లయన్స్ క్లబ్ వేములవాడ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యులు పవన్ కుమార్, బావ్య, లక్ష్మారెడ్డి, నవ్య మానస నేతృత్వంలో మామోగ్రఫీ, బీఎండీ, ప్యాప్ స్మియర్ స్క్రీనింగ్ టెస్టులు మొబైల్ బస్ లో ఏర్పాటు చేసిన ల్యాబ్ ద్వారా ఉచితంగా చేస్తారని పేర్కొన్నారు.వేములవాడ కోరుట్ల బస్ స్టాండ్ రోడ్ లోని మాతృశ్రీ హాస్పిటల్ లో ఈ నెల 30వ తేదీన మంగళవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకు కిమ్స్ ఆసుపత్రి గచ్చిబౌలి హైదరాబాద్, లయన్స్ క్లబ్ వేములవాడ సంయుక్త ఆద్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ అవగాహన శిబిరం నిర్వహించనున్నామని లయన్స్ క్లబ్ వేములవాడ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ వివరించారు పూర్తి వివరాలకు ఈ ఫోన్ నెంబర్ లలో 96763 47589, 81210 01826 సంప్రదించాలని కోరారు

# కామన్ పల్లి నూతన జిపి పాలకవర్గాన్ని సన్మానించిన ఎస్ సి ఆర్ పి ఎస్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మగ్గిడి ప్రణవ్ కుమార్

**జన్నారం 27 డిసెంబర్ నీలగిరి వార్త**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోగల కామన్ పల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులను శనివారం మగ్గిడి ప్రణవ్ కుమార్ షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆధ్వర్యంలోశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్నారం మండల చరిత్రలోనే 3 సార్లు సర్పంచ్ గా గెలిచిన పేరం శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సేవకు పాటుపడేవారినే ప్రజలు ఆశీర్వదించి ఎన్నుకుంటారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ సర్పంచ్ ఆత్రం గోదావరి మారుతీ,కామానపల్లి గ్రామ ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్,వార్డు సభ్యులు చాట్ల తిరుమల-తిరుపతి,కత్తెరపాక కావ్య-ప్రేమ్ కుమార్,పేరం రమ-మహేందర్,జునుగురు గంగజల-గణేష్,తోకల భీమయ్య,వంగల శేఖర్,గ్రామ పెద్దలు మునిగెల భాస్కర్,ముల్కల్ల లచ్చన్న,పేరం రవి,యాట పరమేష్,యూత్ సభ్యులు రాగంశెట్టి ప్రవీణ్,కొత్తపెల్లి రమేష్,కొత్తపెల్లి సురేష్,పేరం రాజేందర్,అచ్చె సాయి కుమార్,చందనగిరి వెంకటేష్, వంగల అభినయ్ తదితరులు పాల్గొన్నారు.





# కస్తూరిబా లో అధునాతన సౌకర్యాల కల్పనకు కృషి!

- ఇరవై లక్షలతో అదరపు తరగతి గది ప్రారంభం
- పాఠశాలలో మంచినీటి సౌకర్యాన్ని త్వరలో కల్పిస్తా!
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్ డిసెంబర్-27 న్రీలగిరి వార్త**

సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో ఇరవై లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన అదనపు తరగతి గదిశనివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు, ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి స్వప్న తో పాటు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. స్వాగత నృత్యంతో పాటు విద్యార్థినిలు చేసిన పిరమిడ్ ను ఎమ్మెల్యే స్వయంగా వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు వారి తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని,మండలంలో ఉన్న కస్తూరిబా పాఠశాల నియోజకవర్గంలోని ప్రత్యేక స్థానం కలిగి ఉందని ఈ పాఠశాలలో చదువుతున్న మూడు వందల అరవై మంది విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని విద్యార్థులు పదవతరగతిలో చక్కటి ఫలితాలను తీసుకువచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో మరో నలభై మంది విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలలో మంచినీటి సౌకర్యం కు ఇబ్బందులు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే మంచినీటి ఇబ్బందిని తొలగించేందుకు కృషి చేస్తానన్నారు. మరో ఇరవై లక్షల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు కొందరు పెడదారి పడుతున్నారని వారిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పూర్తిస్థాయిలో డ్రగ్స్ నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి వాటిపై శ్రద్ధ వహిస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్ను నిర్మూలించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలకు ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించవచ్చని విద్యార్థుల విద్య కోసం ఎప్పుడు ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, భూపతిపూర్ సర్పంచ్. పోచంపల్లి చిన్నయ్య, ఉప సర్పంచ్ కవ్వంపల్లి కార్తీక్, శ్రీ రంగారావు, నరసయ్య పల్లి సర్పంచ్ తిరుమలరావు, నామని రాజిరెడ్డి, గర్రెపల్లి సర్పంచ్ వీర గౌని రమేష్ గౌడ్, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, కవిత విజయేందర్ రెడ్డి, లతోపాటు ఉపాధ్యాయినీలు, విద్యార్థినిల తోపాటు పలువురు పాల్గొన్నారు..







# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు - అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ రు 3.68 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. అంచనా విలువ రూ. 3.40 కోట్లు తో మంజూరైన తారు రోడ్డు (%డీ% రోడ్) మరియు రూ. 25 లక్షలతో మంజూరైన సీసీ రోడ్ కు శంకుస్థాపన చేశారు. దొమ్మేరు గ్రామానికి చెందిన కళ్లేపల్లి బాలాజీ గోకులం షెడ్డును అంచనా విలువ రూ. 2 లక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామ అభివృద్ధికి సంక్షేమ ఫలాలు ప్రతి పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారుఈ కార్యక్రలకు ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ , కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షుడు బేతిన నారాయణ సొసైటీ అధ్యక్షులు గారపాటి రామకృష్ణ జడ్పిటిసి బొంత వెంకటలక్ష్మి సర్పంచి తానేటి కుమారి ఉప సర్పంచ్ కలగర సుబ్బారావు టీడీపీ కొవ్వూరు మండల వైస్ ప్రెసిడెంట్ ఏరు బండి వెంకట్రావు టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు మురముళ్ల సత్యనారాయణ మూర్తి , కలగర రంగారావు , ఏఎంసీ డైరెక్టర్ గంగు మల్ల స్వామి, జొన్న బాల కృష్ణ గారపాటి శ్రీదేవి , కలగర రంగా రావు యలమర్తి రాంబాబు , , కొక్కిరి పాటి శ్రీహరి , సోమలక్ష్మి పంచాయతీ రాజ్ డిఈ నెక్కంటి శ్రీనివాస్ ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## రహదారిపై ఇసుకను తొలగించిన యువకులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ఇసుక రవాణా చేస్తూన్న లారీలు నుండిజారిపడినఇసుకవల్లకొవ్వూరు మండలం చిడిపి ఏటిగట్టు మలుపు దగ్గర రహదారి లో పలు ప్రమాదాలు జరుగుతుండటం తో దేవోక్తి చారిటిబుల్ ట్రస్ట్ అద్వర్యం లోప్రమాదాల నివారణకు ఇసుక తొలగించే కార్యక్రమనిర్వహించారు. బైక్స్, ఆటోలు, లారీలు వంటి వాహనాలు జారీ పడి మరణించిన సంఘటనలు నిర్మూలించాలని బాధ్యత తీసుకున్నారు. ఎవరికి ప్రాణ నష్టం కలగకూడదని వాహనాలుకు, ప్రయాణికులకు ఆటంకంగా ఉన్నటువంటి ఇసుకను తొలగించామని ట్రస్ట్ అధ్యక్షులు తెలిపారు. ప్రాణం విలువ తెలిసిన వారే సమాజసేవ చెయ్యడానికి ముందుకు వస్తారని ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్ అన్నారు. నాగరాజు, సర్వారాయుడు, అనపర్తి రాజు లు ఈ కార్యక్రమం లో భాగం పంచుకున్నారు.



## మానవ హక్కుల రంగంలో ప్రకాశం జిల్లా ఘనత డాక్టర్ షేక్ మహబూబ్ వలీ కి జాతీయ బాధ్యతలు మైనార్టీ నేతకు ప్రతిష్టాత్మక అవార్డు

**మార్కాపురం డిసెంబర్ 27 నీలగిరి వార్తా ప్రతినిధి.**

ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ షేక్ మహబూబ్ వలి...ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి. ప్రకాశం జిల్లా కు గర్వకారణంగా నిలిచేలా మానవ హక్కుల రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ భారత ఉపాధ్యక్షుడిగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించారు అదే సమయంలో ప్రజాసేవ మైనార్టీ హక్కుల పరిరక్షణలో విశేష కృషి చేసిన ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ కు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఈ పదవి బాధ్యతలు అప్పగించిన కార్లతో మన్నేష్ త్రైమార్- లేథై




ఎంబజేదర్ మరియు, మిచెల్ లావు పాపువనీగిగియా 2 వ సెక్రటరీ. మరియు రాష్ట్రీయ అశోక అవార్డును మీనాక్షి లేఖకి మాజీ విదేశి వ్యవహారాలు మరియు సంస్కృతిక శాఖ భారతదేశ రాష్ట్ర మంత్రులు, ఇషికో తనూజా 2018 టూరిజం మిస్ యూనివర్స్ మరియు భారత దేశ ప్రముఖ రెస్లార్ నర్సింగ్ సింగ్ ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం న్యూఢిల్లీ లోని ప్రముఖ అశోక హొటల్ లో బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. డాక్టర్ షేక్ మహబూబ్ వలి అందుకున్న 110 వ అవార్డు. అలాగే అవార్డు పొందిన కాంగ్రెస్ మైనార్టీ నేత ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సేవలు కొనసాగిస్తానని వెల్లడించారు.

## నాల్గవ పేజ్ రీ-సర్వే కి శ్రీకారం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో నాల్గవ ఫేజ్ రీ- సర్వే కార్యక్రమం ప్రారంభిస్తునామని, దీనిలో భాగముగా మలకపల్లి గ్రామ సచివాలయం వద్ద గ్రామ పెద్దలు, రైతులతో గ్రామ సభ నిర్వహించారు. తాళ్లపూడి తహసీల్దార్ ఎన్. లక్ష్మీ లావణ్య , మండల సర్వేయర్ పి. సత్యనారాయణ తెలిపారు. తాళ్లపూడి మండలములో ఉన్న గ్రామాలలో దశలవారీగా రీ సర్వే నిర్వహిస్తున్నామని, ఈ రీ - సర్వే కి రైతులు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపాక రాజేశ్వరి, గ్రామ పెద్దలు, గ్రామ రైతులు, ఆర్.ఐ సాహిత్య, సీనియర్ అసిస్టెంట్ కైగాల రామకృష్ణ, ప్రకాష్, గ్రామ సర్వేర్ నాగేంద్ర, మరియు మండలం లో గల గ్రామ సర్వేయర్లు గ్రామ వి.ఆర్.ఓ లూ పాల్గొన్నారు. అనంతరం గ్రామం లో ర్యాలీ నిర్వహించారు.



# రాష్ట్ర స్థాయి కౌశల్ 2025 పోటీల్లో నాలుగో స్థానంలో నిలిచిన ప్రకాశం జిల్లా జట్టు

**మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి తిప్పన బోయిన హరికిరణ్‌కు ఘన సత్కారం..**

**మార్కాపురం, డిసెంబరు 27, నీలగిరివార్త ప్రతినిధి.**

శాస్త్ర సాంకేతిక రంగంలో దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, అందివచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు విజయాల దిశగా దూసుకుపోవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. భారతీయ విజ్ఞాన మండలి, విజ్ఞాన భారతి, ఆప్కాస్ట్, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఈరోజు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కౌశల్- 2025 పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాప్-6 జట్లకు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులను, వారికి నాణ్యమైన తర్ఫీదు అందించిన ఉపాధ్యాయులను, కష్టనష్టాలను ఓర్చుకుని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రుల సుహృదయ పూర్వకంగా అభినందించారు. ఈ పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు నాలుగో స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆ జట్టులో భాగమైన మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి తిప్పనబోయిన వెంకట హరి కిరణ్ ప్రతిభను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి ఇండియన్ కౌన్సిలర్ కొంపెల్ల విశ్వం,ఆప్కాస్ట్ మెంబర్ సెక్రటరీ శరత్ కుమార్, డైరెక్టర్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఎం. కైలాష్ రావు,విజ్ఞాన భారతి డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణ్యం, విభా ఆంధ్రప్రదేశ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుమంత్,కౌశల్



కన్వీనర్ ఈశ్వర్ రెడ్డిపాల్గొన్నారు. టాప్%-%4లో నిలిచిన ప్రకాశం జిల్లా జట్టుకు చెందిన విద్యార్థి వెంకట హరి కిరణ్‌ను, అతనికి సహకరించిన గణిత ఉపాధ్యాయులు కాళంరాజు వేణు గోపాల్‌ను, అలాగే ఉప విద్యాశాఖాధికారి మామిళ్లపల్లి శ్రీనివాస రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## రానున్న పుష్కరాలకు ప్రజలకు ఇంటింటికి గోదావరి మంచినీరు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : రానున్న పుష్కరాల లోపు కొవ్వూరు పట్టణ, నియోజకవర్గ ప్రజలకు గోదావరి మంచినీరు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మున్సిపల్ ఛైర్పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజెండా లోని 15 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే కొవ్వూరు నియోజక వర్గ ప్రజలకు గోదావరి జలాలు తాగునీరుగా అందించేందుకు కొవ్వూరు మండలం మద్దూరు వద్ద 1400 కోట్లతో నీటి సుద్ది ప్రాజెక్ట్ కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారన్నారు. కొవ్వూరు పట్టణ ప్రజలకు ఈ పుష్కరాల లోగా గోదావరి జలాలను మంచి నీటిగా అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పుష్కర అభివృద్ధి పనులకు సంబంధించి ఇప్పటికే 450 కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి నివేదిక అందించామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ రత్నకుమారి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి సహకరించిన కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఏపీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా అమర్జహబేగ్ బాధ్యతలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కాపవరం గ్రామానికి చెందిన అమర్జహ బేగ్ నియమితులయ్యారు. శనివారం న్యూఢిల్లీలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ చేతుల మీదగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు. ప్రస్తుతం ఏఐసిసి సభ్యురాలుగా ఉన్న అమర్జహ బేగ్ నియమించడం పట్ల కాంగ్రెస్ నాయకులు ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే , లోక్సభ అపోజిషన్ లీడర్ రాహుల్ గాంధీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు అమర్జహ బేగ్ కి పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## సాయి బాబా జీవులను ఉద్ధరించటానికి వచ్చిన దైవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మత సామరస్యానికి ప్రతినిధి షిర్డీ బాబా, ప్రతి జీవిని తన ఖర్మను సైతం తప్పించే దైవం ఉన్నారంటే వారే సాయి బాబా అని కృష్ణ పేర్కొన్నారు. రైస్ మిల్లర్స్ సౌజన్యం తో తాళ్లపూడి లో చేపట్టిన శిర్డి సాయి భక్త సమ్మేళనం కార్యక్రమం లో రెండవ రోజు జరిగిన ప్రసంగాల్లో కృష్ణ చేసిన ప్రసంగం లో పేర్కొన్నారు. అనేక మంది ప్రముఖులు విచ్చేసి విలువైన ప్రసంగాలు చేశారు. రోజుకు నాలుగు సార్లు సాయి హారతి ఇవ్వటం లో అంతరార్ధం వెల్లడించారు. రాజమండ్రి కి చెందిన శివ నారాయణ బృందం 18 హారతులు బాబాబుకు ఇస్తూ పాడిన గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. విభూతిని, ప్రసాదాన్ని, సాయి సచ్చరిత్ర బుక్స్ ను బాబా ప్రసాదంగా అందించారు. రామారావు అనే వక్త బాబా భక్తులు ఎలా వ్యవహరించాలి అనే అంశం పై ప్రసంగించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని 2027 లో మరో నిర్వహించాలన్న ఆలోచనను వేదికపైనే వెల్లడించారు.



## శ్రీ షిర్డీ సాయి భక్త సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న అల్లూరి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామం లో శ్రీ కాకర్ల కల్యాణ మండపం లో జరుగుతున్న అఖిల భారత శ్రీ షిర్డీ సాయి భక్త సమ్మేళనం కార్యక్రమాం లో పాల్గొన్న తాళ్లపూడి మండల టీడీపీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య కమిటీ సత్కారాన్ని అందుకున్నారు. ఆంజనేయ స్వామి దీక్ష తీసుకున్నప్పటి నుండి ఎక్కువ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరవుతున్న నేపథ్యం లో షిర్డీ సాయి ప్రవచన కార్యక్రమానికి విక్రమాదిత్య హాజరై సాయి ని దర్శించుకున్నారు. ఈ సందర్భన్గా లో సేవాదళ్ కమిటీ సాయి ప్రసాదాన్ని అందించి శాలువా తో సత్కరించారు.

